నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 29 జూన్ 2024 | పేజీలు 12

# ఐదేళ్ల కాలంలో జరిగిన లెక్కలు తేల్చండి

గత ఐదేళ్లలో ఏం చేశారు.. లెక్కలన్నీ తీయండి

తోపుదుర్తి మహిళా డెయిరీ కథ ఏంటి... వివరాలు ఇవ్వండి

**రెండు జిల్లాల డి.ఆర్.డి.ఏ పీడీలు, ఏపిఎంలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే పింఛన్ అందాలి**

**క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధికారులతో సమావేశం**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో అమలైన పథకాలు, రుణాలు తదితర వివరాలన్నీ బయటకు తీయాలని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే, పరిటాల సునీత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల డిఆర్డిఏ పీడీలు, ఏపీఎంలతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఒకటవ తేదీ నుంచి పింఛన్ల పంపిణీ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఇంటి వద్దకే ప్రతి ఒక్కరికి పింఛన్ అందాలన్నారు.

మిగతా 03 ››



అడ్డమైన పనులతో అనంత "నగరపాలక" నాశనం

**అమ్మో రామప్రసాద్.. ఆయన వెనుకున్న తోకను చూసి అనంత నగర పాలకలో ఆ ఐదేళ్లు పెద్దపీట వేశారు. అంతే ఇంకేముంది ఆయనే ఏఈ, ఆయనే డిఈ ఏ బిల్లులు చేస్తున్నాడో ఎంత మొత్తంలో చేస్తున్నారో పైవారికి కూడా తెలియకుండా రూ. కోట్లలోనే మేశాడు.. పై పాలక' అధికారులకు మేయించాడటా. ప్రాణాలు కబళించే కోవిడ్ సమయాల్లో కూడా కాసుల కక్కుర్తి పడి ఇష్టం వచ్చినట్లు దొంగ బిల్లులే మొదలు మొక్కల పేరుతో, బ్లీచింగ్ పౌడర్ పేరుతో, ఆఖరికి కార్మికుల పనిముట్ల పేరుతోను, చెత్తను కూడా వదలకుండా రూ.కోట్లు మేసిన మహాముదురు.. కాదు దేశముదురు స్థాయికి ఎదిగిపోయాడు.**

అనంతపురం, మేజర్ న్యూస్

# జంతర్ మంతర్‌లో.. దేశముదురు!?

- రీ ఎంట్రీకి తాజా ఎమ్మెల్యే వద్ద సన్నిహితులతో మంతనాలు
- నాడు చర్యలకు అనంత పాలకుల సాకు
- నేడు అన్నీ తెలిసిన మేఘ ( ఐఏఎస్ ) మౌనం
- రెండేళ్ల కిందటే బదిలీ దర్జాగా నేటికీ ఇక్కడే జీతం
- రూ. కోట్లల్లో మేసి, మేయించి తప్పించుకున్నానన్న ధైర్యం
- ప్రభుత్వ పెద్దల సాకుతో ప్రేక్షకు పాత్ర వహించిన నిఘా, దర్యాప్తు సంస్థలు

**మీరు నన్నేం చేయలేరు..**

అందరికీ తెలుసు, అన్ని తెలిసిన సాక్షాత్తు కౌన్సిల్ సమావేశంలో పాలకవర్గం సభ్యులంతా ఆధారాల తో నిలదీస్తున్న డొంక తిరుగుడు సమాధానా లతో తన వెనకాల ఆ రెడ్డి ఉన్నాడు మీరేం చేయ లేరు అన్న చందంగా ఆఖరికి దర్యాప్తు నిఘా సంస్థలకు సైతం తన ప్రవర్తనతో ముచ్చెమటలు పట్టించారంటే వీరు నమ్ముతారా? నమ్మక తప్పదు ఎందుకంటే అదే నిజం.. ఈయనను నగరపాలక లోనిపై స్థాయి ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డి, ఆయన పై స్థాయి అధికారి పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనాథ్ రెడ్డి. ప్రస్తుత మున్సిపల్ ఆర్డీ నేటికీ కాపాడుతూనే ఉన్నారన్న బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తనకు నచ్చినట్లు బదిలీలు ఆ సమయంలోను నెల నెల నగరపాలక లోనే జీతాలు అనంత నగర పాలకలో సుదీర్ఘకాలంగా ఐదేళ్ల కు పైబడి ఏఈగా, డిఈగా రెండు స్థానాల్లో చేయాల్సిందం తా కావాల్సినం త చేసేసి మొత్తం కార్యాలయం కార్యాలయమే తిరగబడడంతో ఎంచక్కా తనకు కావాల్సిన చోటికి వెళ్లిపోయాడు.

మిగతా 4లో



భారీగా ఎలక్ట్రానిక్ వస్తువులను ఎత్తుకెళ్లిన వైనం

చోరీపై అనేక అనుమానాలు

## ప్రభుత్వ మెడికల్ కళాశాల

# హాస్టల్లో భారీ చోరీ

పొద్దు పొద్దున్నే చోరీకి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు

**రూ.10 నుంచి 15 లక్షల వరకు వాటి విలువ ఉంటుందని అంచనా వేస్తున్నారు**

**నగరంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ లో భారీ చోరీ చోటు చేసుకుంది. ఏకంగా శుక్రవారం తెల్లవారుజామున 5 నుంచి 6 గంటలలోపు గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్ లోకి ప్రవేశించి విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను ఎత్తుకెళ్లిన వైనం వెలుగు చూసింది.**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

ప్రభుత్వం మెడికల్ కళాశాల హాస్టల్ లో అర్ధరాత్రి వరకు విద్యార్థులు చదువుకుంటూ తెల్లవారు జామున గాఢ నిద్రలో ఉన్న సమయాన్ని గుర్తించిన దుండగులు ఏకంగా హాస్టల్ లోకి ప్రవేశించి ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా మొత్తం ఎలక్ట్రానిక్ వస్తువులను ఎంతో చాకచక్యంగా ఎత్తుకొని వెళ్ళిన సంఘటన అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అయితే ఇందులో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది నిత్యం సిసి టీవీల పర్యవేక్షణ నగరం నడిబొడ్డున ఏకంగా పొద్దుపొద్దునే ఇలాంటి భారీ చోరీకి పాల్పడడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

04 పేజీలో



మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలపై

# గట్టి నిఘా ఉంచాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్కోఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్, లాంటివి సాగు, రవాణా చేయకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో గతేడాది జూన్ నుంచి నవంబర్ వరకు కెనాబీస్, ఆల్కహాల్, గంజాయిలాంటి కేసులు నమోదు కాగా, వైజాగ్, శ్రీకాకుళం నుంచి వస్తున్న, అనంతపురం మీదుగా బళ్లారి వెళుతున్న ప్రైవేట్ బస్సులను తనిఖీలు చేయాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రయాణికులను కూడా

మిగతా 2లో



## నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి

**శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనాన్ని నాణ్యతగా అందించాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులకు సూచించారు. మండల కేంద్రం లోని జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకంపై అమలుపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విద్యార్థులతో కలిసి భోజనంచేసి, అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు, బోధ నేతల సిబ్బంది తో కాసేపు చర్చించారు. పాఠశాల నందు డైనింగ్ హాల్ లేదని, పాఠశాలలో ఫ్లోరైడ్ వాటర్‌తో విద్యార్థులు సమస్య పడుతున్నారని, మంచినీరు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. విద్యార్థులకు ఇవాళ తినుబండారాలని పాఠశాల ఆవరణలో ఉచితంగా ఇవ్వాలని తినుబండారుల అమ్మకం దారులకు ఎమ్మెల్యే స్వయంగా డబ్బులు ఇచ్చింది. అనంతరం ఎస్సీ హాస్టల్లో ఫ్యాన్లు లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు

మిగతా 2లో

## అనంత ఆసుపత్రి వద్ద అన్నదానం...



అన్నదానం చేస్తున్న కవిన్ ఆదిత్య, ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. నిర్మల మురళి వారి కుమారుడు కవీన్ ఆదిత్య చేతుల మీదుగా అన్నదానం చేయడం మాకెంతో ఆనందంగా ఉందన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ.. చేసిన పనిలో ఫలితం వచ్చినందుకు ఆనందంతో తనయుడితో కలిసి అన్నదానం చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఓబులపతి, కిష్టప్ప, చంద్రశేఖర్, జగన్నాథ్, రవికుమార్, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మున్నా నగర్ 33వ సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను ఏర్పాటు చేయించిన టిడిపి నాయకుడు రమేష్



చిత్రపటాలను అందజేస్తున్న టిడిపి నాయకులు తొండపునాటి రమేష్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం 21వ డివిజన్ మున్నా నగర్ 33వ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను టిడిపి నాయకులు, ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు తొండపునాటి రమేష్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ, మాజీ కార్పొరేటర్ భారతి, విద్యార్థి విభాగం నాయకులు ఎద్దుల రాజేష్ రాయల్, దాసరి సందీప్ రాయల్, రుషి, వినోద్, రాము, నాగేంద్ర, దేవి, నిర్మల, రేవంత్, సుదర్శన్, శీన కుమార్, ప్రదీప్ నితిన్ కౌశిక్ అరుణ్ ముఖేష్ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం చేయొద్దు : ఎంపీడీవో చంద్రశేఖర్



**కుందుర్పి, మేజర్ న్యూస్** : ఒకటో తేదీ నుండి వృద్ధాప్య, వితంతు, వికలాంగులందరికీ పంపిణీ చేసే ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీలో సిబ్బంది ఎవరు నిర్లక్ష్యం చేయద్దని, కుందుర్పి ఎంపీడీవో చంద్రశేఖర్ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన పింఛన్ల పంపిణీ పై సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహశీల్దార్ తిప్పేస్వామి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఐకెపి ఎపిఎం హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి, రెండు తేదీలలో ప్రజలకు అందించాల్సిన వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేయాల్సిన పద్ధతులపై సచివాలయ ఉద్యోగులకు విధివిధానాలను తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మొదటి తారీఖున పింఛన్ అందించాలని మిగిలిన వారికి రెండో తేదీన పంపిణీ చేయాలని ప్రతి సచివాలయ ఉద్యోగి లాగిన్‌లో 50మంది లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసేలా ప్రణాళిక చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శిలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండి పింఛన్లు కోసం అవసరమైన నగదును నెల చివరిలో బ్యాంకుల నుండి తీసుకొచ్చే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీపై ఎంపిడిఓ కార్యాలయంలో శిక్షణ



**విడపనకల్లు, మేజర్ న్యూస్** : విడపనకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు పెన్షన్ పంపిణీని సచివాలయ సిబ్బంది మరియు ప్రభుత్వ సిబ్బందిచే పంపిణీ చేయుటకు తీసుకొనవలసిన చర్యల గురించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి సి.వి.కొండయ్య ఎంపీడీవో, సత్యబాబు ఈ ఓ పి ఆర్ డి, మరియు భాస్కర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అందరూ పంచాయతీ కార్యదర్శులు, మరియు మండలంలోని అన్ని సచివాలయముల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్లు రేపు పెన్షన్ డబ్బులు బ్యాంకు నుంచి విత్ డ్రా చేసుకోవాలని తెలిపారు. అదే సమయంలో కనీసం ఇద్దరూ సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ సహాయకుని వెంట ఉండాలని, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్లు మరియు పంచాయతీ కార్యదర్శులు 30వ తేదీ అనగా ఆదివారం రోజున ప్రతి గ్రామపంచాయతీ నందు గ్రామసభ నిర్వహించి పెన్షన్ పంపిణీ లబ్ధిదారిని ఇంటి వద్దనే జరుగునని తెలియజేయాలని ఆదేశించారు. పెన్షన్ డిస్బర్స్మెంట్ ఆఫీసర్లు అందరూ కూడా ఆదివారం సాయంత్రం లోపుగా తమకు కేటాయించిన లబ్ధిదారుల ఇల్లు ఎక్కడ ఉన్నది ఒకసారి పరిశీలించుకొనమని, దీనివలన ఒకటవ తారీఖు పెన్షన్ పంపిణీలో ఆలస్యం జరగకుండా ఉండుటకు అవకాశం ఉండునని తెలిపారు. ఒకటో తారీకు సాయంత్రం వరకు 100శాతం పెన్షన్ పంపిణీ చేయాలని ఆదేశించారు.

## డయేరియా సోకకుండా గ్రామాల్లో విస్తృతంగా పారిశుద్ధ్యం పనులు

**ఆమిద్యాల, రాకెట్ల, చిన్న ముష్టూర్ గ్రామాల్లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : మండలంలోని పలు గ్రామాల్లో డయేరియా కేసులు పెరుగుతున్నాయని, డయేరియా సోకకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని పంచాయతీ కార్యదర్శులు కే. మహబూబ్ బాషా, కే. నాగభూషణ, కె. రమణ కుమార్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఉధృతి అతిసార నియంత్రించేందుకు శుక్రవారం ఆమిద్యాల, రాకెట్ల, చిన్న ముష్టూర్ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కే. మహబూబ్ బాషా ఆమిద్యాలలోని పలు కాలనీలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగింపుకు చర్యలు చేపట్టారు. మురుగు నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ అబ్బేట్ ద్రావణాన్ని చల్లించారు. రాకెట్ల పంచాయతీ కార్యదర్శి కే. నాగభూషణ , స్థానిక సర్పంచ్ దయ్యాల శివమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని బీసీ, ఓసి కాలనీ తోపాటు ప్రధాన వీధుల్లో మురికి నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్, పొడి సున్నం చల్లించి పారిశుద్ధం పనులు చేయించారు. అదేవిధంగా మురుగు నీరు, వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి అబ్బేట్ ద్రావణం వేసి దోమల వ్యాప్తి నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్ చిన్న ముష్టూర్ గ్రామంలో ఉధృతి అతిసారా నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్యం పనులు చేయించి, అపరిశుభ్రత, మురుగు నీటి నిల్వల వద్ద ములాతిన్ పౌడర్ వేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల వద్ద చెత్తాచెదారం నిల్వలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కోమల, చాముండేశ్వరి, హేమలత, పద్మావతి, ఎం ఎల్ హెచ్ పి వి. భవాని, ఎస్. భారతి, సచివాల సిబ్బంది మహిళా పోలీసులు పద్మావతి, లక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరికృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ జనార్ధన్, ఉద్యాన శాఖ సహాయకురాలు మీనాక్షి, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలపై గట్టి నిఘా ఉంచాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

తనిఖీ చేయాలని సూచించారు. పాఠశాలలు, హైస్కూల్ లలో కమ్యూనిటీ డ్రైవ్ చేపట్టాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద, సరిహద్దు ప్రాంతాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచాలని, ఎక్కడి నుంచి రవాణా జరిగే అవకాశం ఉందో పరిశీలించి ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడ గంజాయి సాగు చేయడానికి వీలు లేకుండా చూడాలని, మారుమూల ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో పలు చోట్ల పోస్టర్లను, ఐఈసీ మెటీరియల్ ను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ కళాశాలలలో సిసి టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అన్నిచోట్ల సౌకర్యాలు బాగా కల్పించాలన్నారు. జిల్లాలోని రెస్టారెంట్లు, హోటల్స్, బార్లలో మత్తు పదార్థాలు ఉపయోగించకుండా అవగాహన కల్పించేందుకు పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా నశాముక్త భారత్ లో భాగంగా ఎన్హెచ్ఎం ఐఈసీ యాక్టివిటీల కింద " జస్ట్ సే నో టు డ్రగ్స్ మరియు " సే నో టు డ్రగ్స్" అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, డిటిసి వీర్రాజు, అనంతపురం ఆర్డిఓ గ్రంధి వెంకటేష్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డీఈఓ వరలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డివీఈఓ వెంకటరమణ నాయక్, ఏసిఐఓ శ్రీధర్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో స్కూల్ నుండి ఎస్సీ హాస్టల్ ను విజిట్ చేసింది. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను కూడా తనిఖీ చేసే విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడానికి అధికారులు సహకరించి వారు బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పసుపుల హనుమంత రెడ్డి, పొడరాళ్ల రవీంద్ర, ఓబుళపతి, ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్న అంజీ,బాబా ఫక్రుద్దీన్,వీర తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల గ్రిల్, స్కూల్ గేట్ పనులు ప్రారంభం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల వరండాకు గ్రిల్ ఏర్పాటు, స్కూల్ గేట్ పనులు పూర్వ విద్యార్థుల సహకారంతో సుమారు మూడున్నర లక్షల విలువగల పనులు జరుగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. సహకారం అందించిన పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం వారికి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఆదిగానిపల్లి బిజెపి నాయకులు



**కనేకల్లు, మేజర్ న్యూస్** : రాయదుర్గం శాసనస భ్యులు కాల్వ శ్రీనివాసులను ఆదిగానిపల్లికి చెందిన బిజెపి నాయకులు శుక్రవారం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఎన్డీఏ కూటమిలో భాగంగానే శాసనసభ్యులైనా కాలువ శ్రీనివాసులను సన్మానించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కనేకల్ బిజెపి అధ్యక్షులు మల్లయ్య చౌదరి, నాయకులు గుమ్మడి సత్యనారాయణ, ఆదిగానపల్లి సీనియర్ నాయకులు తిప్పేస్వామి, రాజు, రమేష్, అరుణమ్మ, గోవర్ధన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1న ఉండబండ వీరభద్ర స్వామి హుండీల లెక్కింపు : ఆలయ అధికారి సాకే రమేష్ బాబు



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు ఉండబండ వీరభద్ర స్వామి ఆలయ హుండీలను లెక్కించనున్నట్లు ఆలయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆలయ అధికారి హుండీ లెక్కింపు వివరాలను విలేకరులకు వెల్లడించారు. శ్రీ ఉండబండ వీరభద్ర స్వామికి సమర్పించిన కానుకలను వచ్చే నెల ఒకటిన (సోమవారం) లెక్కించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు చెప్పారు. హుండీల్లో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులైన తెల్ల పంచ, కండువా మాత్రమే ధరించి హాజరు కావాలని తెలిపారు.

## డయేరియా నివారణపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు డయేరియా నివారణపై మండల లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సుబ్బ రాజు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ సప్రీన్, ఏఈ హర్షవర్ధన్ రెడ్డి, ఈఓఆర్డి మాధవరెడ్డి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్/జిఎల్ఎస్ఆర్ ట్యాంకులను క్లీన్ చేయించి, క్లోరినేషన్ చేయాలి, అదేవిధంగా ప్రతి నీటి నింపిన ట్యాంకులో 10000 లీటర్లకు 40గ్రాముల బ్లీచింగ్ మోతాదును క్లోరినేషన్ చేయాలని, 2. పైప్ లైన్ లీకేజీలను వెంటనే రిపేర్ చేసి వాటర్ కంటామినేషన్ లేకుండా చూడాలని, 3. నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ /వేస్ట్ ఆయిల్ వేయాలి ఆబెట్ స్ప్రే చేయించాలని, 4. ప్రతి గ్రామంలో దోమల నివారణ ఫాగింగ్ చేయించాలన్నారు. 5. డ్రైనేజీలలో పూడిక తీయించి స్ప్రే చేయించాలని, 6. వాటర్ సోర్సెస్ గల పరిసరాల ప్రాంతాలను క్లీన్ చేయించాలని, 7. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. 8. ప్రతి వాటర్ సోర్సును టెస్టింగ్ కిట్టు ద్వారా టెస్ట్ చేయించాలని, 9. ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును వాడుకలోకి తేవాలని, 10. క్లాప్ మిత్రుల ద్వారా ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరించి షెడ్డు వద్ద సేగ్రిగేషన్ చేయించాలని, 11. ఓడిఎఫ్ం ఐహెచ్ హెచ్ ఎస్ఎల్ సర్వే ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ద్వారా చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు డయేరియా నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల కాలంలో జరిగిన లెక్కలు తేల్చండి

▸▸ మొదటి పేజీ తరువాయి

అలాగే స్వయం సహాయక సంఘాలకు గత ఐదేళ్లలో అందిన సాయం వారి సమస్యలు ఏంటి అన్న అంశాల గురించి ఆరా చేశారు. మహిళా సంఘాల రుణాలు మంజూరులో జరిగిన అవకతవకల గురించి తెలుసుకుని వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా దారి మళ్లడంపై ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివోఏల పనితీరు గ్రామాల్లో ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వస్తున్నాయన్న అంశాల గురించి కూడా ఆరా తీశారు. మహిళలకు జీవనోపాధులు గత ఐదేళ్లలో ఏం కల్పించారన్నది తెలుసుకున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కోసం ఎలా ముందుకెళ్లాలనే అంశంపై ఒక నివేదిక సిద్ధం చేయాలన్నారు. మండల, గ్రామ సమాఖ్యల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. మరోవైపు తోపుదుర్తి సహకార డైరీ స్థితిగతులు ఏంటన్నది ఆరా తీశారు. మొత్తం అందులో ఎంత మంది మహిళలు పెట్టుబడి పెట్టారు.. ఎప్పుడు వారికి ఇంత సొమ్ము చెల్లించారు.. ఇప్పటి వరకు వారికి ఎలాంటి లబ్ది కలిగింది...వంటి అంశాలపై సమగ్రమైన రిపోర్టు ఇవ్వాలన్నారు. అలాగే ప్రస్తుతం ఆ డైరీ పరిస్థితి ఏంటి అన్నది కూడా తెలుసుకున్నారు. శుక్రవారం కూడా పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు నాయకులు తరలివచ్చారు.

## విద్యతోనే భవిష్యత్తుకు పునాది

### టిడిపి నాయకులు మండల కన్వీనర్ గిరి మల్లప్ప, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : విద్యతోనే భవిష్యత్తుకు పునాది అని టీడీపీ మండల కన్వీనర్ గిరి మల్లప్ప పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, నోట్ బుక్కులు తదితర విద్యాసామాగ్రిని ఆ టీడీపీ మండల కన్వీనర్ గిరిమలప్ప, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి కలిసి ఆ పాఠశాల హెడ్మాస్టర్ యోగేంద్రనాథ్, రమ్య టిడిపి కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గిరి మల్లప్ప మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కష్టపడి చదివితే భవిష్యత్తు మీచేతుల్లో ఉంటుందన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా బాగా చదువుకోవాలని సూచించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని విధాల అండదండలందిస్తున్నారని వాటన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ను కలిసిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విజయవాడలో నిర్వహించిన రామోజీరావు సంస్మరణ సభ అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ను జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య అనంతపురం జిల్లా అభివృద్ధి గురించి చర్చ జరిగింది.





### శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో

## ఘనంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్ డా. ఎన్. నారయణరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులను ఆహ్వానించారు. ముఖ్య అతిధులుగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె కిషోర్, పుట్టపర్తి ఎం ఎల్ ఏ పల్లె సింధుర రెడ్డి, విశ్రాంత శాస్త్రవేత్త ప్రొఫెసర్ టి.ఎన్.శివానంద విచ్చేశారు. కళాశాల అసోషియేట్ డీన్ మాట్లాడుతూ.. డి బ్రూసంగ్ అనే పదం జర్మనీ భాషనుండి ఉద్భవించింది. దీని అర్థం స్వాగతించడం అనగా మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం చెప్పడం అన్నారు. ఈ కళాశాలలో ర్యాగింగ్ నిషేదించినట్లు ఆయన విద్యార్థులకు తెలియజేశారు.

ప్రముఖులు మాట్లడుతూ ప్రతి ఒక్క విద్యార్థి, కళాశాలలో చేరినప్పటి నుండి నాలుగు సంవత్సరాలు బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలు తీసుకొని రావాలని తెలియజేశారు. హార్టికల్చర్ కోర్సుకు చాలా డిమాండ్ వుండటం వల్ల రాబోయే రోజుల్లో హార్టికల్చర్ హబ్‌గా మన జిల్లా వుంటుందని దీని వల్ల ఉద్యోగ అవకాశాలు మంచిగా వుంటాయని విద్యార్థులకు తెలియజేశా రు. ఉపన్యాసం అనంతరం మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని బాగా ఆకట్టుకున్నాయి.

### హనుమిరెడ్డిపల్లి, కాలువపల్లి గ్రామ పాఠశాలలో విద్యార్థులకు రూ.16వేలు విలువ గల పుస్తకాలు, డిక్షనరీలు వితరణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హనిమరెడ్డిపల్లి, కాలువపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు అనంతపురం పట్టణానికి చెందిన ఏజిఎస్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు ఏ.జి. శ్రీనివాసరెడ్డి సతీమణి ఏ.జీ ప్రమీలమ్మ విద్యార్థులు చదివి విజ్ఞానం పెంచు కొనడం కోసం సుమారు రెండు పాఠశాలలకు రూ.16000లు విలువ గల నోట్ పుస్తకాలు, పెన్సిల్స్, పెన్నులు, పాఠశాలలోని ప్రథమ శ్రేణి విద్యార్థులకు డిక్షనరీలు, ప్యాడ్ శుక్రవారం ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యాదానం గొప్పదని నేను చేస్తున్న ఈ సేవా కార్యక్రమంతో విద్యార్థులు మెటీరియల్ వినియోగించుకుని చక్కగా చదువుకోవాలని తెలిపారు. వారి దాతృత్వానికి గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు హుస్సేన్ పీరా, పుల్లయ్య, సూర్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లను సక్రమంగా పంపిణీ చేయండి : ఎంపీడీవో



డి హిరేహాల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు పెన్షన్లను సక్రమంగా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని ఎంపీడీవో రఘునాథ్ అధికారులకు ఆదేశించారు. ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామపంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డి హిరే హాల్ మండలానికి మొత్తం 3.60 కోట్ల రూపాయలు 5212మంది లబ్ధిదారులకు సంక్షేమ పెన్షన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. మార్గదర్శకాలు జారిచేస్తూ ప్రతి 60మంది లబ్ధిదారులకు ఒక ప్రభుత్వ ఉద్యోగిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది తెలిపారు. ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వ నిర్దేశించిన విధంగా పంపిణీకి ఆదేశాలు జారీ చేయాలన్నారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లకు జూలై నెలకు రూ.4000లు మరియు ఏప్రిల్, మే, జూన్ నెలలకు నెలకు రూ.1000లు వంతున రూ.3000లు సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏప్రిల్ నెల నుండి రూ.1000లు రూపాయలు కలిపి మొత్తం రూ.7000, వికలాంగులకు నెలకు రూ.6000లు మరియు ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ.3000లు వంతున రూ.9000లు కలిపి రూ.15000లె ప్రకారం పంపిణీ చేయవలెనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మురికి నీటి కాలువల వద్ద పొడిసున్నం చల్లిస్తున్న దృశ్యం

## డయేరియా అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో డయేరియా కేసులు పెరుగుతున్నాయని, డయేరియా అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావ్ సూచించారు. శుక్రవారం మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కార్యదర్శి గౌస్ సాహెబ్ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పదో వార్డ్ రంగా వీధి ప్రధాన రోడ్లు మీద ఉన్న చెత్తాచెదానాన్ని సిబ్బంది చేత తొలగించారు. అపరిశుభ్రత నెలకొన్న పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, మిలతిన్ పౌడర్ చల్లించారు. మురికి నీటి నిల్వలో ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ అబ్బేట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఇంటి చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని ప్రజలకు చెప్పారు. చెత్త ఉండడం వల్ల ఈగలు వస్తాయని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పంచాయతీ కార్యదర్శి కాలనీవాసులకు అవగాహన కల్పించారు.

జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అనుసరిస్తే డయేరియా, మలేరియా లాంటి వ్యాధులు దరి చేరవని తెలిపారు. పట్టణంలో వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, భోజనానికి ముందు రెండు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వన్నూరు సాబ్, రామాంజనే యులు, మహేష్, జైను, ఏఎన్ఎం లు సుహాసిని, హేమలత, సచివా లయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ మహబూబ్ బాషా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరస్వతి, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

**ANANTAPURAMU-HINDUPUR URBAN DEVELOPMENT AUTHORITY (AHUDA)**

**e-Procurement Tender Notice**

టెండర్ నోటీసు నెం : 01/2024-25 , తేది : 26-06-2024 న అహుడా పరిధి నందు చేపట్టబోవు పనికి గాను ఆన్‌లైన్ టెండర్లను స్వీకరించబడును. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును. అంచనా విలువ Rs.13.80 లక్షలు.

Mobile No. 9381915699

Sd/- Vice-Chairperson, AHUDA, Anantapuramu



## ముగిసిన రాయలసీమ కింగ్స్
# క్రికెట్ టీం శిక్షణ శిబిరం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంత క్రీడా గ్రామం వేదికగా జరుగుతున్న రాయలసీమ కింగ్స్ క్రికెట్ జట్టు శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. విశాఖపట్నంలో జరగనున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ 3 పోటీల్లో రాయలసీమ కింగ్స్ జట్టు పాల్గొనబోతోంది. గిరినాథ్ రెడ్డి, సీనియర్ ప్లేయర్ డిబి ప్రశాంత్ కుమార్, కే హెచ్ వీరారెడ్డి, వినయ్ కుమార్ తదితరులు జట్టులో ఉన్నారు. కోచ్ అప్పారావు, స్టాఫ్ ఆధ్వర్యంలో విజయవంతంగా శిబిరం ముగిసింది. జట్టు మేనేజర్ బిఆర్ ప్రసన్న శిబిరాన్ని పర్యవేక్షించినట్లు ఎడిసిఏ జిల్లా కార్యదర్శి మధు ఆచారి తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్లో భారీ చోరీ

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇందులో ప్రధాన సూత్రధారులు ఎవరైనా తెలిసిన వారే ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలుకు చెందిన ఒకే విద్యార్థికి సంబంధించిన రూ. రెండు నుంచి రెండున్నర లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను ఎత్తుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 10 నుంచి 15 లక్షల విలువైన వస్తువులను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. వీటిలో ప్రధానంగా భారీ విలువైన లాప్టాప్ లు, ట్యాబ్లు, సెల్ఫోన్ లతోపాటు వాటికి సంబంధించిన ఇతర సామాగ్రిని దుండగులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఈ అంశానికి సంబంధించి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### గతంలోనూ మెడికల్ కళాశాల మహిళా హాస్టల్లో సెల్ ఫోన్ ఎత్తుకెళ్లిన వైనం

గతంలోనూ మెడికల్ కళాశాల మహిళా హాస్టల్లో గుర్తు తెలియని దుండగుడు యథేచ్ఛగా హాస్టల్ లోకి ప్రవేశించి నిద్రిస్తున్న మెడికో చేతి నుంచి సెల్ఫోన్ చోరీ చేసేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన విద్యార్థినులు గట్టిగా కేకలు వేయడంతో అతను అక్కడి నుంచి పరారయ్యాడు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న మెడికల్ కళాశాల యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీటికి సంబంధించి దుండగులు యథేచ్ఛగా వచ్చి చోరీలకు పాల్పడుతున్న సంఘటనలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటాడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



### తెలిసిన వారి పనేనా...

ఈ అంశానికి సంబంధించి నిందితులు పక్కా ప్లాన్ ప్రకారం వాటిని అనుసరించి మెడికల్ కళాశాల హాస్టల్లోకి ఏదో పూర్తిగా అవగాహన ఉన్న విధంగా చోరీకి పాల్ప డిన సంఘటనకు సంబంధించి ఏఏ రూములలో ఏ ఏ వస్తువులను ఎత్తుకెళ్లారు వాటికి సంబంధించి ఏఏ రూముల వద్ద ఎలాంటి తాళాలు వేయకుండా విడిచిపెట్టారు అనే అంశాలను నిశతంగా వారు పక్కా ప్లాన్ ప్రకారమే దొంగిలించినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశానికి సంబంధించి నిందితులు అత్యంత చాకచక్యంగా ఎలాంటి ఇబ్బంది పడకుండా నిదానంగా మొత్తం వ్యవహారాన్ని చెక్కబెట్టారు. మెడికల్ కళాశాల హాస్టల్ కు సంబంధించి పూర్తి అవగాహనతోనే చోరీకి పాల్పడినట్లు అనుమానాలను అక్కడ ఉన్న విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు.

ఇంత తతంగం జరుగుతుంటే సెక్యూరిటీ సిబ్బంది ఏమి చేస్తున్నారు అనేది ప్రస్తుతం అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. దుండగులు యదేచ్ఛగా వచ్చి చోరీకి పాల్పడి ఏకంగా లక్షల విలువ చేసే ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగిలించుకొని వెళ్తుంటే అక్కడి సిబ్బంది చోద్యం చూస్తున్నారా అంటూ అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నగరం నడిబొడ్డున నిత్యం జనాల రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి చోరీ జరగడంపై భద్రతా వైఫల్యం ఇతర కారణాల కారణంగా అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

# పొట్టకూటి కోసం వచ్చిన వారిపై మహిళల దాడి

**వ్యాపారాలు దెబ్బతింటున్నాయని కలకత్తా కార్మికులపై దాష్టీకం**

**ఇదేమి అన్యాయం అంటూ ప్రశ్నిస్తున్న వైనం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని రహమత్ నగర్ సమీపంలో కలకత్తాకు చెందిన చేతివృత్తుల కార్మికులు జరి మగ్గం వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారిపై అనంతపురం నగరంలో బోటిక్ నిర్వహించే మహిళా నిర్వాహకులు శుక్రవారం సాయంత్రం వారి నిర్వహణ కేంద్రాలపై దాడి చేసి వారి ఫ్లెక్సీలను చించి వేశారు. వారి సామాగ్రిని బయటపడేసి ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఇదేమి అన్యాయం అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కలకత్తా నుంచి వచ్చి అనంతపురం నగరంలో తమ పొట్టను కొడుతున్నారంటూ బోటిక్ నిర్వాహకులు వారిపై దాడి చేశారు. ఒక్కసారిగా దాడికి పాల్పడడంతో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో వారు దిక్కు తోచని స్థితిలో ఉండిపోయారు. ఊరు కాని ఊరు పొట్ట చేత పట్టుకొని వచ్చిన వారిపై ఇలాంటి చర్యలకు దిగడం సరైన పద్ధతి కాదంటూ పలువురు వాడి వ్యవహారాన్ని పెద్ద ఎత్తున తప్పు పడుతున్నారు. గిట్టుబాటు కాకపోతే వారితో మాట్లాడి చర్చలు జరపాల్సిన పరిస్థితి వదిలి ఇలా వారి నిర్వహణ కేంద్రాలపై దాడి చేయడం సబబు కాదని అంటున్నారు. పాపం ఇతర రాష్ట్రాల నుంచి పొట్టకూటి కోసం వచ్చిన వారు వారిపై దాడులు జరుగుతుంటే నిశ్చయస్తులై వ్యవహరిస్తున్నారు. వారికి అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

# జంతర్ మంతర్‌లో.. దేశముదురు !?

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే జీతం మాత్రం ఇక్కడే సుమీ. ఇక్కడ కొస మెరుపు ఏమిటంటే 30.6.2022లో అందరూ ఇంజనీర్ల మాదిరిగా ఇతనికి సాధారణ బదిలీలు రాగా వెళ్లకుండా మరికొంత కాలం ఇక్కడే కొనసాగాడు. సొంత పాలకవర్గం నుండి మరింత వ్యతిరేకత రావడంతో గత్యంతరం లేదని భావించి 17-11-2023లో వర్కింగ్ అరేంజ్మెంట్ బూచి చూపించి ఇక్కడే జీతం తీసుకుంటూ ధర్మవరం కు వేయించుకున్నాడు. అది కూడా దేశంలోనే ఏ ఇంజనీర్ కు లేనంత ప్రత్యేకతతో ఆయనకు కావాల్సిన చోటికి ఇష్టం వచ్చినట్లుగా అనంతనగరపాలకలో సుదీర్ఘకాల ంగా ఐదేళ్ల కు పైబడి ఏఈగా, డిఈగా రెండు స్థానాల్లో చేయాల్సిందంతా కావాల్సినంత చేసేసి మొత్తం కార్యాలయం కార్యాలయమే తిరగబడడంతో ఎంచక్కా తన కావాల్సింది చోటికి వెళ్లిపోయాడు. అది కూడా దేశంలోనేఏ ఇంజనీర్ కు లేనంత ప్రత్యేకతో ఆయనకు కావాల్సిన చోటికి ఇష్టం వచ్చినట్లుగా వారం వ్యవధిలోనే రెండుసార్లు వర్కింగ్ అరేంజ్మెంట్ ఈ ఆర్డర్స్ ను ఏ ఉన్నత అధికారి చూసిన అవాక్కు కావాల్సిందే.










### రామప్రసాదం విషయంలో మేఘ మౌనం!!

అత్యంత అవినీతిపరుడుగా అనంతనగరపాలకలో ఆ డిఈ రామప్రసాద్ ముద్ర వేసుకున్నప్పటికీ, సాధారణ బదిలీల్లో బదిలీ కాకుండా ఇక్కడే జీతం తీసుకుంటున్న నగరపాలక కమిషనర్ మేఘ స్వరూప్ (ఐఏఎస్ ) అటువైపు దృష్టి పెట్టకుండా మౌనంగా ఉండడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఇతనిపై , ఇతను విధులు నిర్వహించిన సమయంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### రీ ఎంట్రీకి ప్రయత్నాలు

రీ ఎంట్రీ కి తాజా ఎమ్మెల్యేతో సన్నిహితుల ద్వారా మంత్రనాలు ఎన్నో చేశాడు ఏమి చేసినా ఎవరు ఏమి చేయలేకపోయారు.. ఏమి ఆ ధైర్యం. మళ్లీ తాజాగా తాజా ఎమ్మెల్యే ని పట్టుకొని గ్రాండ్ ఎంట్రీ తో నగరపాలక సంస్థలోకి మన రామ ప్రసాదం రానున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అది కూడా ఈయన్ను మళ్ళీ ఇక్కడే ఉంచుకుంటే అప్పటి పాలక ఉన్నత అధికారులకు ఏ విధంగా వడ్డించాడో అంతకు రెట్టింపు భోంచేయవచ్చు అన్న సలహాలు ప్రస్తుత ఎమ్మెల్యేకి కొందరు ఇచ్చినట్లు తెలిసింది. ఇలాంటి మరో ఆసక్తి కథనాలతో పాఠకుల ముందుకు మీ “మేజర్ న్యూస్”

## జేఎన్టీయూ ఇన్చార్జ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎస్వీ సత్యనారాయణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంచార్జ్ రిజిస్ట్రార్ గా ఆచార్య యస్.వి. సత్యనారాయణ పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి, ఈ భాధ్యతను అప్పగించారని, వాటిని సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్బంగా ఆచార్య సి. శశిధర్, డైరెక్టర్లు, భోధన భోధనేతర, ఔట్సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.



**ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గాజువాక శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి.**

**● అనంతపురం విద్య మేజర్ న్యూస్**

# కృష్ణమూర్తి సేవలు ఎనలేనివి

**కృష్ణమూర్తి దంపతులను సన్మానించిన విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలనికి చెందిన కాల్వ కృష్ణమూర్తి దశాబ్దాల కాలంగా హెచ్.ఎల్.సి డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఆయన శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని నిరంతరం ఆయన చేస్తున్న, ఉద్యోగం వృత్తి మీద ఎంతో శ్రద్ధగా ఉండేవారని సమయపాలన పాటించే వారిని, ఇటువంటి వ్యక్తి పదవి విరమణ పొందడం అందరి ప్రశంసలు పొం దడం అభినందనీయమని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కొనియాడారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ పదవి విరమణ పొందిన కృష్ణమూర్తి దంపతులను శాలువాల కప్పి పూల హారాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తో పాటు శివరాంపేట ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, లక్ష్మన్న, మండల, అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, దళిత సంఘం నాయకులు సిద్ధప్ప, జగన్నాథ్, జయన్న, పరమేష్ ,విహెచ్పిఎస్ శ్రీరాములు, కలగళ్ల ముత్యాలు, కాంగ్రెస్ నాయకులు శివరాంపేట ఆంజనేయులు ఇప్పేరు శైలద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నాటుదాం..పర్యావరణాన్ని కాపాడుదాం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గంలో విరివిగా చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుదామని బిజెపి నాయకులు శుక్రవారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో చెట్లు నాటుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టప ర్తి మండల పరిధిలోని వెంగళ మ్మ చెరువు, పంచాయతీ పరిధిలోని కంబాలపర్తి గ్రామంలో బూత్ నెంబర్ 82 లో చెట్లను నాటారు. ఈ చెట్లను సంరక్షించుకోవడం కూడా మన బాధ్యత తేనని వారు గ్రామస్తులకు, యువతకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గ్రామస్తులు బిజెపి నాయకు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆనంద్ గా ఆనంద్ , బిజెపి ముఖ్య నేతలు కొండమరాజు రాష్ట్ర కల్లుగీత కార్మికులు కన్వీనర్ హరి కృష్ణ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ జిల్లా ట్రెజరర్ సురేంద్రబాబు ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు గంగిశెట్టి ఆవుల విష్ణు సోషల్ మీడియా కన్వీనర్ వెంకట శివ చంద్రశేఖర్ కంబాలపర్తి సర్పంచ్ వేమన్న నర్సింహులు గంగాద్రి పాల్గొన్నారు.

## ఉమాపతి సేవలు అమోఘం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ సమావేశ భవనంలో డి యం హెచ్ఓ డాక్టర్ ఈబి దేవి అధ్యక్షతన. ఇదే కార్యాలయములో డెమోవిబాగం నందు పనిచేస్తూ ఈ నెల 30 వ తేదీన పదవివిరమణ చేయబోతున్న శ్రీ లేపాక్షి ఉమాపతి పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి .దేవి మాట్లాడుతూ ఉమాపతి వైద్య ఆరోగ్య శాఖ లో గత 35 సంవత్సరాలుగ పనిచేసిన ప్రతి చోట ఎంతో అంకిత భావంతో పనిచేసి వైద్య శాఖకు మంచి పేరు రావడానికి ప్రయత్నం చేసారని తెలిపారు ,అంతేకాక ఏ పని అప్ప గించిన అంకిత భావంతో తో ,సమయపాలనతో పనిచేసేవారని తెలిపారు. ఉమాపతి యొక్క శేష జీవితం ఆయురారోగ్యాలతో దేవుడు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా సుజాత , డా యుగంధర్ , డా అనుప మ , డా రవి శంకర్ ,డా సైదన్న , కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు , ఎస్ ఓ. మహమ్మద్ రఫీ, ఉప డెమో త్యాగరాజ్ , గంగాధర్ , సూపరిండెంట్. వివిజయభాస్కర్ రెడ్డి , సురేష్ ,కమలాకర్ రాజు, పవన్ అసోసియేషన్ నాయకులు. మాధవ , చంద్రమోహన్, లక్ష్మన్న ,షఫీ , శ్రీధర్ బాబు. లక్ష్మీనారాయణ , సాంబ శివమ్మ , మొదలగువారు పాల్గొన్నారు .

## బీసీ గురుకులాల్లో బ్యాక్‌లాగ్ సీట్ల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాలలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలలో ఖాళీగా ఉన్న 6,7,8,9 వ తరగతులకు ఈ నెల 20,21 తేదీలల్లో ప్రవేశ పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయని జిల్లా కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు. విద్యార్థుల మెరిట్ జాబితాను అన్ని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల యందు నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్లు తెలిపారు. అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలకు సంబంధించిన మెరిట్ విద్యార్థులు నార్పల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో బాలురకు జూలై 2న, బాలికలకు జూలై 03న ఉదయం 10 గంటలకు మెరిట్ జాబితా ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మెరిట్ విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేస్తామని అనంతపురం జిల్లా బిసి గురుకుల పాఠశాలల కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు.

## మెరిట్ ప్రాతిపదికన సీట్ల కేటాయింపు

కదిరి, మేజర్ న్యూస్ : అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న 6,7,8,9 వ తరగ తులకు ఈ నెల 20 మరియు 21 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వ హించినట్లు సత్యసాయి జిల్లా బీసీ గురుకుల పాఠశాల కన్వీనర్ రమాదేవి కో కన్వీనర్ ఫణీంద్ర నాయుడు తెలిపారు. ఇందులో 63 సీట్లకు మొత్తం 1301 మంది విద్యార్థులకు గాను 957 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారన్నారు. ప్రవేశ పరీక్ష ఫలితా లను మెరిట్ జాబితా ప్రకారం అన్ని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల యందు నోటీస్ బోర్డు నందు ఉంచినట్లు పేర్కొన్నారు. అనంత పురం, శ్రీ సత్య సాయి జిల్లాలకు సంబంధించిన మెరిట్ విద్యార్థు లు నార్పల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల యందు అబ్బాయిలకు జూలై 2 న, అమ్మాయిలకు 03 వ తేదీన ఉదయం 10 గంటల కు మెరిట్ జాబితా ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మెరిట్ విద్యా ర్థులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియ జేశారు. మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల 6,7,8,9 వ తరగతుల బ్యాక్ లాగ్ ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాలు mjpapbcwreis. apcfss.in వెబ్ సైట్ నందు శుక్రవారం నుంచి అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు నిధులు మంజూరు

### - జెడి మధుసూదన్‌రావు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలోని పది సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ఒక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పూర్తి స్థాయి మరమ్మత్తులు, మౌళిక సదుపాయాల కల్పన కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి రూ. 1,35,82,850లు నిధుల విడుదలకు అనుమతులు మంజూరు చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పనులను త్వరిగతిన పూర్తి చేయాలని రాష్ట్ర విద్య సంక్షేమ మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ ఈఈకు ఆదేశించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇటివల కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జెడ్పి సిఈవో, ఎంపీడీఓలు, తహశీల్దార్లు బృందాలుగా ఏర్పడి ఇటివల జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి, ఎక్కడెక్కడ మరమ్మత్తులు, మౌళిక సదుపాయాలు తక్షణ అవసరమో గుర్తించి నిధులు మంజూరు చేయడంపై జిల్లా సాంఘిక సంక్షేమ వసతి గృహాల అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో అనంతపురము నగరంలోని బాలికల కళశాల వసతి గృహానికి రూ.10,82,400, ప్రిమెట్రిక్ బాలికల వసతి గృహానికి రూ. 11,93,100, రూ. రాయదుర్గం బాలుర వసతి గృహం రూ.11, 25,450, శెట్టూరు బాలుర వసతి గృహానికి రూ.10,14,750, గుంతకల్లు నెం.1బాలికల వసతి గృహానికి రూ.5,90,400, గుంతకల్లు నెం.2 బాలికల వసతి గృహానికి రూ.8,36,400, తాడిపత్రి బాలుర హస్టల్‌కు రూ. 17,83,500, శింగనమల బాలుర వసత గృహానికి రూ.13,53, 000, రాకెట్ల బాలుర వసతి గృహానికి రూ.10,14,750, కూడేరు బాలుర వసతి గృహానికి రూ.12,54,600 విడుదల చేసినట్లు తెలిపారు. వీటితో కురుగుంట అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మరమ్మత్తులకు రూ.21,50,000 మంజూరు చేసినట్లు జెడి మధుసూదన్‌రావు తెలిపారు.

## హెూరాహెూరీగా రాష్ట్ర హాకీ పోటీలు..

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో రెండవ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాకీ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి హాకీ క్రీడాకారులు పాల్గొని తమ సత్తాను చాటుతున్నారు. మొదటి రోజున ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. తదుపరి రెండవ రోజు ఏడు జ ట్లు తలపడ్డాయి. ఇందులో తిరుపతి వర్సెస్ నంద్యాల పోటీ పడగా తిరుపతి ఐదు గోల్స్, నంద్యాల ఒక గోల్, వైయస్సార్-శ్రీకాకుళం 5-1, పుట్టపర్తి-నెల్లూరు 7-1, గుంటూరు-కర్నూల్ 2-0, అనంతపురం - ఎన్టీఆర్ జిల్లా 5-3, అనకాపల్లి-ఏలూరు 12-0, కడప-నంద్యాల 4-1, సత్యసాయి జిల్లా-గుంటూరు జిల్లా 3-1 రావడం జరిగిం దన్నారు. విజేతలైన వారిని శ్రీ సత్య సాయి జిల్లా హాకీ కమిటీ వారు అభినందించారు. రెండవ రోజు హాకీ పోటీలకు ముఖ్య అతిథులుగా చేనేత పారిశ్రామికవేత్త బిజెపి నాయకుడు జింక రామాంజనేయులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్ క్రీడాకారులతో గౌరవ వందనం తీసుకొని, వారికి శుభాకాంక్షలు తెలియజేసి పోటీలను ప్రారంభిపజేశారు. అనంతరం ముఖ్య అతిథులను వైస్ ప్రెసిడెంట్, హాకీ



ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి శ్రీ సత్య సాయి జిల్లా సూర్యప్రకాష్, హాకీ జిల్లా సహాయ కార్యదర్శి అరవిందు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్, మారుతి, అమ్ముద్దీన్, కిరణ్, కోచ్ హేసెన్ తదితరులు శాలువా, పూలమాల, జ్ఞాపకతో ఘనంగా సన్మానించారు. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర హాకీ పోటీలు నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల పిడీలు, పిఈటిలు, హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దకే పంపిణీ

**- 1న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ**
**- పెన్షన్ పంపిణీ పై శిక్షణ తరగతులు నిర్వహించిన అధికారులు**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు జులై 1వ తేదీన ఇంటింటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈపెన్షన్ల పంపిణీ చేసే బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అప్పగించారు. పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తాడపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సచివాలయ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి పెన్షన్ పంపిణీపై మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఏవో వాసుదేవ రెడ్డి, ఈఓఆర్డి జిలాన్ భాష, ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వృద్ధాప్యం, వికలాంగులు, ఒంటరి మహిళ, తల సేమియా, చేనేత, అభయ హస్తం,పెన్షన్ ఆర్టిస్ట్, డప్పు కళాకారులు కళ్ళు గీత కార్మికులు, చర్మ కళాకారులు, ట్రాన్స్ జెండర్



రకాల పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని అధికారులకు తెలిపారు. పింఛన్‌దారులకు మొత్తం రూ.7వేలు అంటే జూలై మాసానికి రూ.4వేలు, ఏప్రిల్, మే, జూన్ నెలలో మూడు నెలలకు సంబంధించి నెలకు రూ.1000 చొప్పున బకాయిలు మొత్తం రూ.3 వేలు పంపిణీ చేయాలని, మిగిలిన కేటగిరీలకు ప్రస్తుత ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేయాలని తెలిపారు.

## ఎంఈఓ 2లకు సమాన హెూదా కల్పించాలి..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఎంఈఓ 1 లాగే ఎంఈఓ టూలకు సైతం సమాన హెూదా అధికారులను కల్పించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎంఈఓ టూ ల సంఘం అధ్యక్షులు బొల్లె ప్రసాద్ మంత్రికి విన్నవించారు. వారు శుక్రవారం పెనుగొండలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమంద చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లాలోని ఎంఈఓ ల సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై ఆమె స్పందించి ఈ సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తానని ఎంఈఓ ల రెండు ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రభుత్వం మీకోసం పనిచేస్తుందని, మీ సమస్యలు ఎలాంటివైనా వాటిని చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బల్లె ప్రసాద్ కార్యదర్శి రవిచంద్ర ,ట్రెజరర్ గోపాల్, సుధాకర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాలికల హైస్కూల్, జూనియర్ కళాశాల తనిఖీ

**- మంత్రి సవితమ్మ**
**-మీ ఇళ్లలో ఇలాగే ఉంచుకుంటారాంటు ఆగ్రహం**
**-చేనేత పరిశ్రమ బాగుంటే ఆప్కో రంగం మరింత మెరుగుపడుతుంది**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నందు ఐదు సంవత్సరాలుగా ఆప్కో పరిస్థితి బాగాలేదని, చేనేత పరిశ్రమ బాగుంటే ఆప్కో రంగం మరింత మెరుగుపడుతుందని వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించాలని బీసీ సంక్షేమ చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలో బాలికల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం, విద్యార్థులతో ఉపాధ్యాయుల భోధన తీరును అడిగి తెలుసుకున్నారు అనతరం విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్లకు పరిశీలించారు. మరుగుదొడ్లు అద్వానంగా ఉండడం పై మంత్రి సవితమ్మ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మీ ఇళ్లలో ఇలాగే ఉంచుకుంటారా అంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యార్థుల మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సవితమ్మ అన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చేనేత మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ఇంటర్నేషనల్ మార్కెట్ కూడా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అప్కో షోరూంలో మరిన్ని తీసుకొస్తామని సవితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరం రక్తదాతను అభినందించిన కలెక్టర్ వినోద్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో రక్త బంధం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు కన్నా వెంకటేష్ ఆధ్వర్యంలో వందలాదిమంది రక్తము అవసరమైన వారికి ఈ ఆర్గనైజేషన్ ద్వారా రక్త దాతలు ముందుకు వచ్చి తమ మానవతను చాటుకుంటున్నారు. ఈ ప్రకారంగా కన్నా వెంకటేష్ నేతృత్వంలో అనేక రక్తదాన శిబిరంలో రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు పూర్తి దశలో పాల్గొంటూ తమ ద్వారా రక్తదానాన్ని ఇస్తున్నారు. ఇందులో భాగంగానే ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ కు చెందిన చంద్రశేఖర్ రక్త బంధం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను రక్తదాతల్ని ప్రోత్సహించుటలో ఎంతో మంచి గుర్తింపును పొందారు. చంద్రశేఖర్ చేస్తున్న సేవను అనంతపురం జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ అభినందించి, శుభాకాంక్షలు తెలుపుతూ వారి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకొని, ఘనంగా సన్మానించడం జరిగింది. తదుపరి కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మీరు మీ సంస్థ రక్త బంధం ఆర్గనైజేషన్ రెడ్ క్రాస్ సంస్థతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుటలో సహకరించినందుకు మీకు జ్ఞాపకం అందజేస్తూ సన్మానిస్తున్నాం అని తెలిపారు. అనంతరం రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి మా సంస్థ రక్తదాతలునీ ప్రోత్సహిస్తున్నందున జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ చేతుల మీదుగా నన్ను ఘనంగా సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు తదుపరి రక్త బంధం ఆర్గనైజేషన్ కన్నావెంకటేష్ కూడా చంద్రశేఖర్ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి ప్రాజెక్ట్ గోరంట్ల మండలంలోని సామల పల్లి, మోటారు పల్లి, కాటేపల్లి, సోమందేపల్లి మండలం పత్తికుంటపల్లి, వెలిదడకల అంగన్వాడీ కేంద్రాలు సిడిపివో అనురాధమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రానికి సరఫరా అయ్యే పౌష్టికాహారం నిల్వలు పరిశీలించారు. పొడిగా వుండే ప్రదేశంలో ఆహారపదార్థాలు నిల్వ చేయాలని కార్యకర్తలకు సూచించారు. లబ్దిదారులను పిలిపించి మీటింగ్ ఏర్పాటు చేశారు. సిడిపివో అనురాధమ్మ లబ్దిదారులతో మాట్లాడుతూ గర్భిణి అని నిర్ధారణ అయిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకోవాలని అంతే బాధ్యతగా పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రం నుండి తీసుకెళ్ళి పొడి ప్రదేశంలో నిల్వ చేసుకుని ప్రతి రోజూ క్రమం తప్పకుండా తీసుకోవాలని అప్పుడే పౌష్టికాహార లోపం తగ్గి తల్లి బిడ్డ ఆరోగ్యంగా వుంటారని తెలియజేశారు. సరైన ఆహారంతో పాటు సరైన సమయంలో తీసుకోవాల్సిన టీకాలు కూడా తీసుకోవాలన్నారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. ఆటపాటలతో అక్షరాలు నేర్పే బడే అంగన్వాడీ అని



పిల్లలకు మంచి అలవాట్లను నేర్పుతూ మధ్యాహ్న భోజనం అందిస్తూ అంగన్వాడీ కార్యకర్తలు విద్యను భోదిస్తూ మానసిక వికాసాన్ని కలిగిస్తాయని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోని సీజనల్ వ్యాదులు పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. త్రీడీలో సిడిపివో అనురాధమ్మతో పాటు గోరంట్ల సూపర్వైజర్ రజిత, సోమందేపల్లి సూపర్వైజర్ శుభరాణి వున్నారు.

## ఐఎన్‌డి జీనియస్

### కో కన్వీనర్‌గా నరసింగ్ గోపీచంద్ ఎన్నిక



గోరంట్ల, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గౌనివారిపల్లికి చెందిన నరసింగ్ గోపీచంద్ బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీలో బిటెక్ సిఎస్‌సి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఈయన ఎబివిపి ఎపి రాష్ట్ర ఐఎన్‌డి జీనియస్ కో కన్వీనర్‌గా (ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు) నియ మించబడ్డారు.

## పాఠశాలలో తాగునీటిపై పరీక్షలు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** డయేరియా లాంటి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న సందర్భంగా తాడిపత్రి మండల పరిధిలోని గన్నెవారి పల్లి ఎంపి.యుపి. ఎస్ పాఠశాలలో శుక్రవారం తాగునీటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఐజయ్య, విద్యాశాఖ అధికారి రామ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు.

## మంత్రి సవితమ్మను
# కలిసిన మండల విద్యాశాఖ అధికారులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం నందు శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జోలి శాఖ చేనేత శాఖ మంత్రి సవితమ్మని మండల విద్యాశాఖాధికారి-2 సంఘం కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గత ప్రభుత్వంలో జాబ్ చార్ట్ విషయంలో జరిగిన వివక్ష మరియు అన్యాయాల గురించి మంత్రికి వివరించారు. జిల్లాలో మండల విద్యాశాఖ అధికారులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను మంత్రికి విన్నవించుకున్నారు. మంత్రి సావధానంగా విని మీ సమస్యలపై విద్యాశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 15 మండలాల విద్యాశాఖాధికారి - 2లు పాల్గొన్నారు.

# పాలన గాడి తప్పిందన్నది అవాస్తవం

**-అంగన్వాడి వర్కర్లు**



**ధర్మవరం మేజర్ న్యూస్..** ధర్మవరం ఐసిడిఎస్ లో పాలన గాడి తప్పిందన్నది అవాస్తవమని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసి యేషన్ పేర్కొంది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్లు ఉమాదేవి తదితరులు మాట్లాడుతూ ధర్మవరం ఐసిడిఎస్ లో పాలన ప్రశాంతంగానే జరుగుతోందని ఎవరికైనా వేధింపులు కానీ అక్రమ చర్యలు కానీ లేవన్నారు. ఐసిడిఎస్ లోని అధికారులు కానీ సిబ్బంది కానీ తమ పరిధికి లోబడి పని చేస్తూ అంగన్వాడి సెంటర్ల బలోపేద్దానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఐ సి ఎస్ సి డి పి ఓ వివాదాలకు తావు లేకుండా వ్యవహరిస్తోందని వారు కితాబిచ్చారు. గతంలో పనిచేసిన అధికారుల కంటే వస్తా సిడిపిఓ వేధింపులు గాని ఇబ్బందులు పెట్టడం గాని ఉండవన్నారు. ధర్మవరం అంగన్వాడి పలువురు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పరిటాల శ్రీరామ్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో వాటి బలోపేతానికి కృషి చేయాలని వారు పరిటాల శ్రీరామ్ కోరారు.

# పెనుకొండను సుందర పట్టణంగా తీర్చిదిద్దుదాం

**-రాజకీయాలను అభివృద్ధికి ముడి పెట్టకండి**
**-పెనుకొండ నగర పంచాయతీ సర్వసభ్య సమావేశంలో మంత్రి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం నగర పంచాయతీ సమావేశ భవనంలో నిర్వహించిన అత్యవసర సర్వసభ్య సమావేశానికి మంత్రి పాల్గొన్నారు. రాజకీయాలను ఎన్నికల వరకే చూడాలని అనంతరం అభివృద్ధికి కృషి చేయాలని కౌన్సిల్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

**- హెడ్మాస్టర్ విజయ భాస్కర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను తప్పక అభ్యసించాలని హెడ్మాస్టర్ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గొట్లురు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం చే మంజూరు కాబడిన స్కూల్ బ్యాగులు, పుస్తకాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యతోనే చిన్నారుల జీవితములో వెలుగులు వికసిస్తాయని తెలిపారు. ప్రభుత్వంచే 150మంది విద్యార్థులకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విద్యాసామాగ్రిని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళి రెడ్డి, చంద్రశేఖర్ రమీ జాబి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్..

కదిరి, మేజర్ న్యూస్: జూలై 1న పట్టణంలోని మున్సిపల్ కార్యా లయ కౌన్సిల్ సమావేశం హాల్ నందు మునిసిపల్ ఎక్స్ అఫీ షియో సభ్యులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయనున్న ట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొనాలని కోరారు.

## క్షయ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ప్రతి సోమవారం గురువా రం క్షయ వ్యాధి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డాక్టర్ కనేనాయక్ తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం మండలం లోని అన్ని గ్రామాలలో వైద్య సిబ్బంది 60 ఏళ్ల పైబడిన వారికి, 18 సంవత్సరాలు పైబడి ఉన్న షుగర్ వ్యాధిగ్రస్తులు, పొగ తాగేవా రికి ,మద్యం సేవించే వారికి ఆరోగ్య రక్షణ కోసం బిసిజి టీకాలు వేస్తున్నామని పేర్కొన్నారు. పై వారందరూ ఈ టీకాలు వేయించు కోవాలని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామాంజులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె..



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రాగాని పల్లి గ్రామానికి చెందిన చిట్టిబాల కేశవ రెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో పుట్టపర్తి నియో జకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఈ సమాచారాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామా నికి చెందిన కష్టాల్లో ఉన్న పలు కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. అంతకు ముందు అరవవాండ్ల పల్లి వద్ద నిర్మించిన మార్కెట్ యార్డ్ భవనాన్ని పరిశీలించారు. వాటి వివరాలను సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మైలే శివశంకర్ తోపాటు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడిని సన్మానించిన టిడిపి నాయకులు..

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వ ర్యంలో శుక్రవారం రాష్ట్ర బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు మెట్ట వంశీకృష్ణ ను స్థానిక స్వాతి క్లినిక్ నందు దృశ్యాలువలు పూలమాలలతో సన్మా నించారు. ఎన్డీఏ కూట మికి అభ్యర్థి విజయా నికి కృషి చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు పుట్టపర్తి నియో జకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని అదే విధంగా బడుగు బలహీ న వర్గాల వారికి భారతీయ జనతా పార్టీ ప్రాధా న్యత ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయు డు, కేబీ మంజునాథ రెడ్డి, డి. హనుమంత రెడ్డి, మాజీ డైరెక్టర్ ఎం నరసింహులు, అనిల్ కుమార్ ,రవికుమార్ , పి సాయినాథ్, దుద్దు కుంట శివారెడ్డి , ఆటో కేశవ, టైలర్ విశ్వనా థ్ ,డి.బాలిరెడ్డి,జె శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాపా రాయుడు,రవీంద్ర నాయక్ , అంజి నాయక్ ,జనసేన మహేష్, కార్యకర్తలు ఉన్నారు.



# దోమల నివారణకు ఫాగింగ్..

కదిరి, మేజర్ న్యూస్: వర్షాకాలం ప్రారంభం కావడంతో పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేర కు మున్సిపల్ కమిష నర్ కిరణ్ కుమార్ దోమల నివారణకు పాగింగ్ ను చేయిస్తు న్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలు అనారోగ్యం గుడి కాకుండా చర్యలు చేపట్టాలని చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సాయంత్రం వేళ మున్సిపల్ కార్మికుల చేత పట్టణంలోని వార్డులలో పాగింగ్ చేపడుతున్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ కటింగ్ ఖాదర్ భాష, బబ్లు, జేఎస్ మన్సూర్,



శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమణ కార్యదర్శి హుస్సేన్ పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేంతవరకు పోరాడుతాం

### -సిపిఐ మండల కార్యదర్శి శివప్ప



లేపాక్షి మేజర్ న్యూస్:- పేదలకు పట్టాలు ఇచ్చేంత వరకు పోరాడుతా మని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప వెల్లడి .మండల కేంద్రంలోని స్థానిక లేపాక్షి గ్రామపంచాయతీ ప్రభుత్వ స్థలంలో సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీ కే ఆదినారాయణ రెడ్డి కాలనీలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలు తమ గుడిసెల్లో పాలు పొంగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్ప మాట్లాడుతూ నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ఎన్నోసార్లు రెవిన్యూ అధికారులతో మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోకపోవడంతో సిపిఐ ఆధ్వర్యంలో వికే ఆదినారాయణ రెడ్డి కాలనీ ఏర్పాటుచేసి నిరుపేదలు గుడిసెలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలి ఇచ్చేంతవరకు అలుపెరుగని పోరాటం సిపిఐ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో విజేత మానస్వి



నల్లమాడ, మేజర్ న్యూస్ :ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యాడ్మింటన్ అండర్ 11 (బాలికల) పోటీలలో మండలానికి చెందిన డాక్టర్ రమేష్ నాయక్ కుమార్తె మాన స్వి చౌహాన్ జిల్లాస్థాయి విజేతగా నిలిచారు. నేడు జరిగే రాష్ట్రస్థాయి డబుల్ బ్యాడ్మింటన్ సైతం విజేతగా నిలిచినట్లు పేర్కొన్నారు. విద్యార్థి నికి బ్యా డ్మింటన్ అసోసి యేషన్ కార్యదర్శి జయ కుమార్ మెమెంటోలు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. నేడు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున మానసిక పాల్గొంటుం దని ఇందులో కూడా విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా మండలంలోని నీరాల వంక తండాకు చెందిన ఉద్యోగులు ప్రజలు విద్యార్థిని అభినందిస్తూ.. టాటా స్థాయి పోటీల్లో కూడా విజేతగా నిలిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన సర్పంచ్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిజి ప్రాజెక్టు గిరిజన బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం గేమే నాయక్ తండా సర్పంచ్ మూడే కాంతమ్మ సందర్శిం చారు. తరగతి గదులు, స్టోర్ రూమ్, భోజనశాల, పాఠశాల ప్రాంగణమును పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతుల పై విద్యార్థినిలతో అడిగి తెలుసుకున్నారు. అందులో ముఖ్యం గా తాగునీరు, సిబ్బం ది కొరత, పరిశుభ్రత, భోజన వసతి, వేడి నీళ్లకు సోలార్ ప్లాంట్ పనిచేయకపోవడంతో చన్నీటి స్నానం చేస్తు న్నామని ఇలా మరి కొన్ని సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా.. విద్యార్థినుల సమస్యను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయ కులు ఉత్తన్న నాయక్, నాగ భూషణ నాయక్, వెంకటమల్లునాయు డు, సోమశేఖర్ నాయుడు, ఈశ్వర్ నాయక్, రాజశేఖర్ నాయక్ ఉన్నారు.

## నేడు మున్సిపాలిటీ సమావేశం..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ అత్యవసర కమిటీ సమావేశం ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ అంజయ్య తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు. కౌన్సిలర్లు సంబంధిత అధికారులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. కాగా ఎన్నికలు ముగిసిన తరువాత మొదటిసారి ఈ కౌన్సిల్ సమావేశం జరగనుంది. సంఖ్య బలం తక్కువ ఉన్న కౌన్సిలర్లు ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చిన సందర్భంగా రెట్టింపు ఉత్సాహంగా సమావేశంలో సమస్యల పట్ల చర్చించే అవకాశం ఉంది.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### - జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

హిందుపురం మేజర్ న్యూస్:-పట్టణంలోని బాలయేసు కాలేజీ లో శుక్రవారం నాడు ఏఐఎస్ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ,శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాకినాడలో జులై 8,9,10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ, శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా, సమాజంలో, విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికితీయడానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ,రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై



సామాజిక ,ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని కావున కాకినాడలో జరగబోయే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ మూర్తి , నాయకులు పవన్,గోపి, మంజునాథ్,అబ్రహం,అనిల్, హేమంత్,మహేష్ బాబు, సౌజన్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.

# నన్ను ప్రారంభించి పుణ్యం కట్టుకోండి బాబు..

- నూతనంగా నిర్మించిన కాలిన రోగుల వైద్య విభాగం ఆత్మఘోష...
- ముస్తాబైనా ప్రారంభానికి నోచుకోని వైనం..


ఉపయోగంలోకి రాని న్యూ బర్న్స్ వార్డ్




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అంతా గందరగోళ పరిస్థితి. గతంలో సూర్య మేజర్ న్యూస్ ఉపయోగం లోకి రాని రాలిన రోగుల వైద్య విభాగం అనే వార్తను ప్రచురించింది. దీంతో స్పందించిన అధికారులు చిన్నపాటి మరమ్మతులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇదంతా బాగానే ఉంది ముస్తాబైన ప్రారంభానికి మాత్రం నోచుకోక నన్ను ప్రారంభించండి బాబు అంటూ కాలిన రోగుల ప్రత్యేక వైద్య విభాగం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులను వేడుకుంటుంది. ఈ అంశానికి సంబంధించి గతంలో టిడిపి పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ప్రత్యేకంగా కాలిన రోగులకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా అప్పటి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి చేతుల మీదుగా దానికి శంకుస్థాపన చేశారు. అప్పటి పుణ్యకాలం కాస్త అయిపోతే గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి రాష్ట్ర మంత్రి విడదల రజనీ చేతులమీదుగా అధికారులు ఎలాంటి ప్రమాణాలను పాటించకుండా కేవలం ఆమె చేతుల మీదుగా ప్రారంభించాలనే ఉద్దేశంతో ఎడాపెడా ప్రారంభించేసారు.. కానీ దానిని కనీసం అందుబాటులోకి తీసుకురాలేదు. దీంతో సూర్య దినపత్రిక ఈ అంశానికి సంబంధించి మే 15వ తేదీన " ప్రారంభానికి నోచుకోని కాలిన రోగుల వైద్య విభాగం" అంటూ కథనాన్ని ప్రచురించింది. దీంతో స్పందనగా అధికారులు ఇబ్బడి ముబ్బడిగా పనులను పూర్తి చేశారు. దీంతో "ముస్తాబవుతున్న కాలిన రోగుల వైద్య విభాగం" అంటూ కథనాన్ని మే 23వ తేదీన ప్రచురించింది. కానీ నెల రోజులు గడిచిన అధికారులలో ఎలాంటి చలనం రాక ఇప్పటికీ కూడా కనీసం ప్రారంభించాలనే ఆలోచన కూడా రాకపోవడం అత్యంత దారుణమని తెలుస్తోంది. ఆయా శాఖల అధికారుల అలసత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా ఇలాంటి వ్యవహారం కొనసాగుతోందని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. చిత్తశుద్ధి లేని అధికారులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పదుల సంఖ్యలో ఉన్నారని వారి నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది అంటూ బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు.

## ఎందుకింత నిర్లక్ష్యం..

అధికారులకు పూర్తిస్థాయిలో చిత్తశుద్ధి ఉంటే రోగులకు మంచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది. అనంతపురం చుట్టుపక్కల వివిధ పరిశ్రమలు ఉన్న నేపథ్యంలో ప్రమాదవశాత్తు చోటు చేసుకునే అగ్ని ప్రమాదాల లో గాయపడిన రోగులకు మెరుగైన వైద్య చికిత్సలను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే అందించే వీలు ఉంది. ప్రస్తుతం అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం కొనసాగుతున్న నేపథ్యంలో నన్ను ప్రారంభించండి మహాప్రభు అంటూ కాలిన రోగుల వైద్య విభాగం కోరుకుంటుంది. ఇప్పటికైనా అధికారులలో చలనం వచ్చి దానిని ప్రారంభిస్తారా... లేక తమ మొద్దు నిద్రను అలాగే కొనసాగిస్తారా.. అనేది వేచి చూద్దాం..

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్ : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 39 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, బోర్డ్, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయాలని, ఇందుకోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ప్రమాదాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలపాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారుల్లో కొన్నిచోట్ల మెయింటెనెన్స్ బాలేదని, ఆయాచోట్ల ప్లాంటేషన్, లైటింగ్ చేపట్టాలన్నారు. ఎన్జీవోలు రాబోయే రోజుల్లో ఇంకా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతివారం ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రతపై స్లొగన్స్ ప్రదర్శించాలని, కలెక్టరేట్ వద్ద డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో 40 సీసీ కెమెరాల ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని, దాని ఫీడ్ పోలీస్, జిల్లా కంట్రోల్ రూమ్ లోకి రావాలన్నారు. నగరంలో తపోవనం, సాక్షి ఆఫీస్ రూట్ లో లైటింగ్ ఏర్పాటు, కళ్యాణదుర్గం రోడ్ లో లైట్స్ ఏర్పాటు వారం రోజుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ (ఎమర్జెన్సీ ) నెంబర్ 1033 పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారుల పై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాడైన డ్రంక్ అండ్ డ్రైవ్ పరికరాలను మరమ్మతులు చేయించాలన్నారు. నగరంలో పలుచోట్ల నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను నివారించాలని, నగరంలోని పోలీస్ కంట్రోల్ బంకు వద్ద, ఓల్డ్ టౌన్ కూరగాయల మార్కెట్, పిటిసి, తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను వారం రోజులు సమయం తీసుకుని పరిష్కరించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో పార్కింగ్ ప్రాంతాలను మార్చడం, లైట్లు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ సమావేశంలో భాగంగా జనవరి నుంచి 20 కేసులు నమోదు కాగా, ఆయా కేసులకు సంబంధించి తహసిల్దార్లు మూడు రోజుల్లోగా రిపోర్ట్లను అందించాలని, అనంతరం వారం రోజుల్లోపు క్లయిమ్ సెటిల్మెంట్ చేయాలన్నారు. ఇందులో భాగంగా ప్రమాదంలో గాయపడిన వారికి 50 వేల రూపాయలు, మరణించిన వారికి రెండు లక్షల రూపాయల వరకు క్లయిమ్ చేయవచ్చని, పెండింగ్ క్లయిమ్ సెటిల్మెంట్ పూర్తిగా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, డీఎస్పీ ఆంథోనప్ప, ట్రాఫిక్ సిఐ నారాయణరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఈఈ ప్రసాద రెడ్డి, ఆర్డిటి కోఆర్డినేటర్ తిప్పేస్వామి, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి

కదిరి (అమడగూరు) మేజర్ న్యూస్ : ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలలో అధిక ప్రాధాన్యత వికలాం గులు కు ఇవ్వాలని కొట్టు వారిపల్లి ఉప సర్పంచ్ కడపల జనార్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సమాజంలో సకలాంగులు ఏదో విధంగా మంచి జీవితం గడుపుతున్నా రని, అయితే వికలాంగులు మాత్రం తమ జీవితాన్ని త్యాగం చేసి సమాజంలో జీవించి ఉన్నారు. అయితే ప్రభుత్వాలు వారికి సంక్షేమ పథకాలలో అధిక ప్రధానితో కల్పిస్తే సకలంగుల మాధురి వారు కూడా సమా జంలో గౌరవ ప్రతిష్టలు పొందుతారు అన్నారు. ప్రధానంగా వికలాంగు లకు అన్ని సంక్షేమ పథకాలలో వారికి మొదట లబ్ధి చేరే విధంగా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్-చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు

## నూతన చట్టాలపై పోలీసులు అవగాహన పెంచుకోవాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : జూలై 1వ తేది నుండి నూతన చట్టాలు అమలు లోకి రానున్న నేపథ్యంలో, ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది అవగాహన పెంచుకోవాల ని వాటిపై పూర్తిగా పట్టు సాధించే విధంగా చూడాలని అదనపు ఎస్పి ఎన్ విష్ణు తెలిపారు. జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులకు నూతన చట్టాలపై పుట్టపర్తి ఐటి కోర్ట్ టీంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి నూతన చట్టాలపై అదనపు ఎస్పీ విష్ణు అవగాహనా కార్యక్రమం శిక్షణ నిర్వహిం చారు. జూలై 1వ తేది నుండి కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత , భారతీయ సాక్ష్యా అధినియం చట్టాలపై పోలీస్ అధికారులకు పూర్తి అవగాహ నా కల్పించి, కొత్త, పాత చట్టాలలో మార్పులు, చేర్పులను క్షుణ్ణంగా వివరించి వారికున్న సందేహాలను నివృత్తి చేశారు. . నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కొరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీతో పాటు డీఎస్పీ వాసుదేవన్ లీగల్ సేల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఐటీ కోర్ టీం సుదర్శన్ రెడ్డి, సీఐలు, ఎస్సైలు , పాల్గొన్నారు.

# నూతన పట్టణ తెదేపా కన్వీనర్ ఏకగ్రీవ ఎంపిక



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణ నూతన తెదేపా కన్వీనర్ ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలోబీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో శ్రీరాములు యాదవ్ ను పెనుకొండ తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఆయన పార్టీ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేశాడనే ఉద్దేశంతో ఆయనను ఎన్నుకొన్నారు. ఆయన గతంలో ఎంపిటిసిగా, మండల కన్వీనర్ గా, పనిచేసాడు గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పెనుకొండ మున్సిపాలిటీ ఎన్నికలలో 1వ వార్డు నందు శ్రీరాములు యాదవ్ కౌన్సిలర్ గా కూడా తన కుటుంబం నుంచి గీతా హనుమంతును గెలిపించుకొన్నాడు. 2024 సార్వత్రిక ఎన్నికలలో పట్టణంలో ఉన్న 24 బూతులలోనూ సవితమ్మ గెలుపు కోసం విశేషంగా ప్రచారం చేసి, గెలుపు కుకృషి చేయడం అలాగే తన బూతు 170 బూత్ ఇస్లాపురం గ్రామం నందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బూతుల కంటే 569 ఓట్లు మెజార్టీ తెప్పించడం జరిగింది. అందువలన పార్టీకి ఎనలేని కృషి చేసినందున ఆయన సేవలు మరింతగా వినియోగించుకోవాలని ఉద్దేశంతో ఆయనను పట్టణ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసిన అనంతరం మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారు. అనంతరం పట్టణ తెదేపా మహిళా అధ్యక్షురాలుగా మాజీ ఎంపిటిసి రమణమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఇద్దరికీ మంత్రి సవితమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీకి విశేషంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలిపారు.

# మాంగల్య షాపింగ్ కాంప్లెక్స్ మూసేంతవరకు పోరాటాలు ఆపం

**- ధర్మవరం పట్టుచీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో ఇటీవల ప్రారంభించబడిన మాంగల్య షాపింగ్ మాల్ ను మూసేంతవరకు మా పోరాటాలు ఆపమని ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సాలే వీధిలోని వ్యాపారుస్తుల సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ మాంగల్య షాపు యజమాని ఓం నమశ్శివాయ అనే వ్యక్తి గత కొన్ని నెలల కిందట ధర్మవరంలో మాంగల్య షాపింగ్ మాల్ను ప్రారంభించడం వలన స్థానికంగా ఉండే వస్త్ర వ్యాపారులు పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, వారి వ్యాపారాలు మూతపడే స్థితికి రావడం జరిగిందని తెలిపారు. ఆ షాపింగ్ మాల్ అప్పట్లో తాము అడ్డుకొని, ఎక్స్ ఎమ్మెల్యే కేతేటి వెంకట్రామిరెడ్డి కూడా విన్నవించుకోవడం జరిగిందని, కానీ కేతిరెడ్డి మా సమస్యను పెడచెవిన పెట్టి, మాంగల్య షాపింగ్ మాల్ ను ప్రారంభించడం దారుణమని తెలిపారు. అంతకు మునుపు తెలంగాణ మాంగల్య షాప్ యజమాని ఓం నమశ్శివాయ వ్యక్తితో ఫోన్లో మాట్లాడడం జరిగిందని, దుబారాగా మాట్లాడటం మాకెంతో బాధను కలిగించిందని తెలిపారు. అయినా సరే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పట్టుచీరలను అమ్మని వ్వమని, కొనుగోలు చేయనీయమని హామీ ఇచ్చినా కూడా వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇచ్చిన హామీ కూడా నిలబెట్టుకోలేకపోవడం వ్యాపారస్తుల జీవన విధానం పూర్తిగా దెబ్బతినిందని తెలిపారు.తదుపరి ఇటీవలే జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వద్ద పట్టణ వ్యాపారస్తులు ఈ మాంగల్య షాపింగ్ మాల్ పై పలు సమస్యలను తెలుపుతూ, వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని కనీసం బోనీ కూడా జరగటం లేదని వారు విన్నవించు కోవడం జరిగిందన్నారు. స్పందించిన చిలక మధుసూదన్ రెడ్డి మాంగల్య షాపింగ్ మాల్ ఎమ్మెల్యేతో, ఆరోగ్య మంత్రి, ముఖ్యమంత్రితో, ఉపముఖ్యమంత్రితో చర్చించి త్వరగా మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, తదుపరి వ్యాపారస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది అని తెలిపారు. చిలకం మధుసూదన్ రెడ్డి ఇటువంటి నిర్ణయం తీసుకోవడం మాకెంతో సంతోషమని,వారికి ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. అప్పట్లో ధర్మవరంలోని కొద్దిమంది వ్యాపారులు వ్యాపారాలను నాశనం చేయడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాంగల్య షాపింగ్ మాల్ను చట్టప్రకారంతో లేదా వ్యాపారస్తుల వ్యతిరేకతో తాము నిర్ణయం తీసుకొని తప్పక అడ్డుకుంటామని తెలిపారు. నేడు ధర్మవరంలో వస్త్ర వ్యాపారాలు పూర్తిగా డీలపడ్డాయని, నిర్వీర్యం కావడం జరిగిందని, వ్యాపారాన్ని నమ్ముకున్న వారి కుటుంబము, పిల్లల చదువులు కృష్ణాష్టకంగా మారడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా త్వరలో మరో మార్వాడి కూడా మరో షాపింగ్ మాల్ పెడుతున్నారన్న సమాచారాన్ని తీసుకొని, అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డికి తెలపడం జరిగిందని. వారి స్పందించి ఆ షాపింగ్ మాల్ను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. తదుపరి ధర్మారం పట్టణంలో వేరే రాష్ట్రం నుంచి మార్వాడీలు వచ్చి ఎలక్ట్రికల్ షాపులు, ఇతరత్రా వ్యాపారాలు చేయడం జరుగుతుందని, స్థానికంగా ఉన్న వ్యాపారులు కూడా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలన్నీ మా సంఘం దృష్టికి రావడం జరిగిందని, త్వరలో వస్త్ర వ్యాపారులతో సమావేశాన్ని నిర్వహించి మాంగల్య షాపును, స్థానికంగా మార్వాడీలు జరుపుతున్న వివిధ వ్యాపారాలను తప్పక అడ్డుకొని తొలగించడం జరుగుతుందని తెలిపారు. మా సంఘం ద్వారా స్థానికంగా ఉండే వ్యాపారుల అభివృద్ధికి మాత్రమే తాము పాటుపడుతామని, ఏళ్ల తరబడి చేనేత పరిశ్రమను నమ్ముకున్న వారికి నేడు జీవన విధానం ఊహించుకుంటే ఎంతో బాధాకరమవుతుందని తెలిపారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కోటం హేమంత్ కుమార్, డైరెక్టర్లు గాండ్ల రామాంజనేయులు, పల్లా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్**
అనుమానస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం తిరుచానూరు పోలీస స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ కాలనీలో చోటుచేసుకుంది. తిరుచానూరు.సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంఅంకంపల్లికి చెందిన రమేష్ (26) తిరుమలలో ఓ షాపులో పనిచేస్తూ దామినేడు ఇందిరమ్మ గృహాలలో సురేష్ కుమార్ తో కలిసి ఉంటున్నారని చెప్పారు. గురువారంరాత్రి కడుపునొప్పి ఉందని తోటి స్నేహితుడికి సమాచారం ఇచ్చినట్లుతెలిపారు. కడుపు నొప్పి తగ్గకపోవడంతో శుక్రవారం మధ్యాహ్నం అంబులెన్స్ లోతరలిస్తుండగా మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి ఆధార్ కార్డు ఆధారంగా బంధువులకి సమాచారం అందించామన్నారు. బంధువులకు ఫిర్యాదు మేరకు అనుమానాస్పదకేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుచానూరు సిఐ వెల్లడించారు.



# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**- ఎస్సీ , ఎస్టి ,బిసి, మైనార్టీ విభాగాల సమన్వయకర్త డా. కొప్పుల రాజు**

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలో గత నెల రోజుల క్రితం దారుణ హత్యకు గురైన ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యదర్శి ,యువ న్యాయవాది సంపత్ కుమార్ స్వగృహాన్ని శుక్రవారం నాడు భారత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ విభాగాల సమన్వయకర్త( ఐఏఎస్) డాక్టర్ కొప్పుల రాజు సందర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం సంపత్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంపత్ దారుణ హత్యకు గల కారణాలను తెలుసుకొని తప్పకుండా న్యాయ పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. మీ కుటుంబానికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని హామీ ఇస్తూ ప్రస్తుతం తన వంతు రూ .1,00,000 నగదు అందించి మనోధైర్యం ఇచ్చారు.ఈ సందర్భంగా కొప్పుల రాజు విలేకరులతో మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన దళితుడు సంపత్ కుమార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక అగ్రవర్ణాల వారు ఇలాంటి ఘాతకానికి వడగట్టారని ఆరోపించారు.సంపత్ కుమార్ దారుణ హత్య గూర్చి భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేందుకు కృషి చేస్తామన్నారు.మృతుడి తండ్రి కథనం మేరకు ఓ దళితుడు దారుణ హత్యకు గురైతే అధికారయంత్రాంగం ఏమాత్రం పట్టించుకోలేదని వాపోతున్నాడని పేర్కొన్నారు. ఈ కేసు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద నమోదు చేయడం జరిగింది అయితే ఇంతవరకు దోషులను అరెస్టు చేయలేదంటే పోలీసుల నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో అర్థం అవుతుందని ఆయన విమర్శించారు. నిందితులను శిక్షించే విధంగా ప్రత్యేకంగా ఓ అడ్వకేట్ ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డిసిసి అధ్యక్షుడు సుధాకర్ , కె టి శ్రీధర్, సాకె శంకర్ నాగమదు,కదిరప్ప,హిందూపురం కాంగ్రెస్ నాయకులు శ్యాం కిరణ్, కలీం, హనుమంతరాయుడు, ఫిరోజ్,సలాం, సాబ్జాన్, శాహీన్, ధర్మవరం అశ్వర్తనారాయణ, పెనుకొండ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగాదమ్మ తిరుణాల

గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండలంలోని కటారు పల్లి పంచాయితీ నందు సాదులవాండ్లపల్లి గ్రామంలో భోగాదమ్మ అమ్మవారి 2 వ వార్షికోత్సవ తిరుణాల ఘనంగా నిర్వహించారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట న్నప్రసాద్ ఆదేశాను సారం మండల కన్వీనర్ సీఎం కొండయ్య, తెదేపా నాయకులు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీ నర్ సీఎం కొండయ్య, నాయకులు శివయ్య, బూత్ కన్వీనర్ నరసింహులు( చిన్నోడు), పాలఏకిరి సంగం నాయకులు నాగరాజు, రాము,నాగరాజు, ఆంజనేయులు నాయక్, తెదేపా నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పల్లా నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం

**- రానున్న రోజుల్లో వైసీపీ మనుగడ ప్రశ్నార్థమవుతుంది : దగ్గుపాటి**

**- రాష్ట్ర అధ్యక్షుడు పల్లాని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్**

**- జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్‌తో కలసి శుభాకాంక్షలు**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతుందని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్?లో పార్టీ కార్యకర్తల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరిలతో కలసి దగ్గుపాటి పల్లా శ్రీనివాసును కలిశారు. పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో అచ్చెన్నాయుడు వైసీపీని ఎదుర్కొని సమర్థవంతంగా పని చేశారన్నారు. ఇప్పుడు పార్టీ అధికారంలోకి వచ్చిందని... ఇలాంటి సమయంలో పార్టీ మరింత కీలకం కానుందన్నారు. గతంలో విశాఖపట్నం పార్లమెంటు పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఈ బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించగలరన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ మనుగడ కూడా ప్రశ్నార్ధకమవుతుందని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.






## కార్పొరేట్,ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పీఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఇన్‌చార్జ్ ఆర్ సతీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలో పీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సమావేశం అబ్దుల్ ఆలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర అధ్యక్షులు ఎస్. అబ్దుల్ ఆలం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శివ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలు విరుద్ధం గా లక్షల ఫీజులు వసూలు చేస్తూ యూనిఫాం పుస్తకాలు పేరుతో వ్యాపారం చేస్తున్నారన్నారు. తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.నూతన విద్యా విధానాన్ని మార్పులు చేయాలని, విద్యార్థులు అన్ని దశల్లోను ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టి,విద్య పూర్తయ్యాక ఉద్యోగం కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని తద్వారా నిరుద్యోగాని అరికట్టాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రతిభ భారతి, రాష్ట్ర సహాయ ప్రసన్న కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు రవికుమార్,జీవన్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు వలి,ఆఫ్రిద్, మహిళా నాయకులు మౌనిక,వసంత, తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణంలో 10శాతం చెల్లించేలా లోక్ అదాలత్‌లో బ్యాంకులకు ఆదేశాలివ్వాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పంట రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతులను నోటిసులు పంపుతూ ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని జిల్లాలో వరుస కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శనివారం జరిగే లోక్‌ఆదాలత్‌లో రైతులు తీసుకున్న పంట రుణంలో 10శాతం కట్టించుకునేలా బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో గత పది సంవత్సరాలుగా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. 2023 ఖరీఫ్ రబీ లో సకాలంలో వర్షాలు రాక అతివృష్టి అనావృష్టి వల్ల సాగుచేసిన వేరుశనగ ,పప్పు సెనగ ,మిరప పత్తి ,ఆముదం ,జొన్న కొర్ర , మొక్కజొన్న ,సజ్జ ,పొద్దుతిరుగుడు ,మినుములు ,పెసలు ,సోయాబీన్ ,ఉద్దులు ఉలవలు ,తెల్ల కుసుమ ,ఇతర పంటలు పూర్తిగా నష్టపోయారన్నారు. ఆయకట్టు కింద కింద సాగుచేసిన పంటకు అందక అందక నష్టపోవడం తీవ్రంగా నష్టపోవడం తీవ్రంగా నష్టపోయి పెట్టిన పెట్టుబడులు కూడా రాక పోవడంతో చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో అన్నదాతలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బ్యాంకు అధికారులు పంట రుణాలు చెల్లించమని స్టేట్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఐఎన్ జి వైశ్య బ్యాంకు రైతులకు నోటీసులు ఇచ్చి తీవ్ర ఒత్తిడిలు చేసి కోర్టులద్వారా నోటీసులు పంపించి భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని 10శాతం పంట రుణం కట్టించుకునేలా లోక్‌ఆదాలత్‌లో న్యాయమూర్తిలు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## పగడాలవారిపల్లిలో ఘనంగా అక్కదేవతల ఎలవగంప ఉత్సవం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :
మండలంలోని పగ డాలవారిపల్లి లో పూజారి పెద్ద నారా యణప్ప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ అక్కదే వతలకు యలవగంప కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల తో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పగడాలవారిపల్లి గ్రామం ప్రజలు ప్రతి ఇంటి నుంచి పసుపు, కుంకుమ, గాజులు, పచ్చ సామాజిక ప్రత్యేకతలు భాగంగా శ్రీ అక్కదేవతల గిరు గుల పూజలు, కలి సాల పూజలు, అక్క దేవతల కొలువై ఇంటి నుంచి పగడాల వారి పల్లి పూర్వ వీధుల్లో ఎలవగంప కార్య క్రమాన్ని ఊరేగింపు ఉరుముల వాయి ద్యాలతో తీసుకుపో యి, అక్కదేవతల ప్రతిరూపంగా ఎడు మంది చిన్నారులకు ఒళ్ళు నింపే కార్య క్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమం అధిక సంఖ్యలో భక్తాలు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.



# విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- సాంఘిక సంక్షేమ శాఖ జెడికి ఏపీ ఎంఎస్ఎఫ్ నాయకుల వినతి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హస్టళ్లో విద్యార్థులకు మౌళిక సదుపాయాల కొరత లేకుండా చూడాలని ఆ శాఖ జెడి మధుసూదన్‌రావుకు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా సాంఘిక సంక్షేమ హస్టళ్లు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో విద్యార్థులు అరకొర సదుపాయాల మధ్యనే చదువులను కొనసాగిస్తున్నారన్నారు. హస్టళ్ల భవనాలు వర్షాలు కారుతున్నాయని, మరుగు దొడ్లు విద్యార్థులకు తగిన సంఖ్యలో లేవని, పలు చోట్ల ప్రహరిగోడలు లేవన్నారు. ప్రభుత్వం వెంటనే హస్టళ్లకు మరమ్మత్తులకు నిధులు విడుదల చేసి మౌళిక సదుపాయాల సమస్యను పరిష్కరించాలని కోరారు. విద్యార్థులకు హస్టళ్లల్లో సురక్షితమైన తాగునీటిని, మెను ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. వార్డెన్లు



స్థానికంగా ఉండటంతో విద్యార్థులకు క్రమతప్పకుండా స్టడీ నిర్వహించాలని ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోవాలని జెడిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్,ఏపీ ఎమ్మార్పీఎస్ తూముచెర్ల సాకే నరసింహు లు, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు గణేష్ ,రామ్ చరణ్,అభిషేక్ పాల్గొన్నారు.

# గత పాలకులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే నీటి కొరత

**- పరిష్కారానికి మంత్రి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్ హామీ**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పట్టణ ప్రజలకు నీటి అవస రాలు తీర్చడానికి అవసరమైన మేర నీటి సౌకర్యం, వసతులు ఉన్న గత పాలకులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా కృత్రిమ నీటి కొరత నెలకొందని, ఈ విషయమై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మం త్రి సత్య కుమార్ యాదవ్, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్‌లకు సమగ్ర నివేదిక అందించగా, సమస్య పరిష్కారానికి సత్వరమే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారని పట్టణ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మనో హర్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో తెలిపారు. ఆరోగ్య వైద్య శాఖామంత్రి సత్య కుమార్ యా దవ్, పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు శుక్ర వారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశామన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, అధికారుల నుండి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. కూటమి నాయకుల ఆదేశాను సారం స్థానిక సంప్, ప్రధాన పంపింగ్ సంపులను పరిశీలించి వివ రాలను సేకరించి సమగ్ర నివేదిక రూపొందించి మంత్రి సత్య కుమార్ యాదవ్ కు, పరిటాల శ్రీరామ్ కు



నివేదించగా వీటిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తం గా నెలకొన్న తాగునీటి సమస్యను ఆరు నెలల లోగా పరిష్కరిస్తామని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో అమరాకేశవ, నందా, నారాయణస్వామి, రంగనాయకులు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్పిరిట్ ఫ్యాక్టరీతో మా జీవితాలు దుర్భరం - గ్రామ ప్రజలు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రేకలకుంటలో పంచాయతీ తీర్మానం లేకుండానే స్పిరిట్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని ఆ ఊరి గ్రామ ప్రజలు రోడ్డెక్కారు. వివరాలకు వెళితే అనంతపురానికి కూత వేటు దూరంలో ఉన్న రేకులకుంటలో స్పిరిట్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు చేపట్టకూడదని, అదేవిధంగా ప్రజల ఆమోదయోగమైన ఏ ఫ్యాక్టరీ పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం మంచిది కాదని ఫ్యాక్టరీ యజమానులకు గట్టి సమాధానం ఇవ్వాలని ఉద్దేశంతోనే నార్పల రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు.

### బడుగులపై మీ పెత్తనం ఏంటో

**- సాకే రామకృష్ణ, జిల్లా ఎస్టీ సంఘం మాజీ అధ్యక్షులు**

కుల మతాలకు అతీతంగానే మేము గ్రామాల్లో కలిసిమెలిసి ఉంటున్నామని, జెసి రవీంద్ర రెడ్డికి మా ఊర్లో గతంలో కూడా యూరియా ఫ్యాక్టరీకి గ్రామ ప్రజలందరూ ఒప్పందం తెలిపారు అన్నారు. అయితే చిన్న సన్నకారు రైతులపై , బడుగు బలహీన వర్గాల ప్రజలపై ఆయన పెత్తనం ఏంటో మాకు అర్థం కాకుండా పోయింది. గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకోకుండా ఏ రకమైన ఫ్యాక్టరీ పెట్టుకున్న గ్రామ ప్రజలందరూ సహకరిస్తారని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే



స్పిరిట్ ఫ్యాక్టరీల వల్ల మా పిల్లల జీవితాలు కూడా దుర్భరంగా మారుతాయి అని అన్నారు.

### ప్రజల అభ్యంతరాలు మీకు పట్టవా

**- మాజీ సర్పంచ్ నారాయణస్వామి**

పంచాయతీలో తీర్మానం కాకుండానే ఫ్యాక్టరీ నిర్మాణం అన్నది చట్టపరంగా నేరం ఉన్న విషయం అధికారులు తెలియదా. ప్రజల ప్రాణాల కంటే ఫ్యాక్టరీల నిర్మాణమే మీకు ముఖ్యమని అనుకుంటే ఈ నిరసనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదిశేషు, తిరుపతయ్య, రవి,ఆకుల నాగభూషణ్, లక్ష్మి నారాయణ,కోటేష్,సాయి, చిన్నా,ముని పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన భగత్ సింగ్ నగర్ సచివాలయ సిబ్బంది

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ సచివాలయంలో పెన్షన్ల పంపిణీ శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున హాజరయ్యారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా ఎన్డీఏ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలని సచివాలయ అధికారులను కోరారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు కౌన్సిలర్



కొత్తపల్లి మల్లికార్జున కు శాలువాతో సన్మానించారు.

## "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీం" నూతన మార్గదర్శకాలపై సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు మరియు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో ఎంపీడీవో, ఈఓఆర్డి "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్" పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ 239 క్లస్టర్ కు సచివాలయ సిబ్బందిని మ్యాపింగ్ చేయడం జరిగిందని బెలుగుప్ప మండలానికి డిఆర్డిఏ కార్యాలయం నుండి అందిన సమాచారం మేరకు 5857 పెన్షన్లకు గాను రూ.3,95,98,500లు జమ చేయడం జరిగిందని, 29వ తేదీ శనివారం బ్యాంకు నుండి పెన్షన్ నగదు మొత్తం డ్రా చేయడం జరుగుతుందని, జూలై 1వ తేదీ ఉదయం 6గంటల నుండి పెన్షన్ మొత్తలను లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గోపాల్, శమంతకమణి, శోభన్ బాబు, జగదీష్, ప్రవీణ్ కుమార్, రామ్మూర్తి, ఉమాదేవి, అశోక్, ఉమాశంకర్, రవికుమార్, పాండు, వెంకటేశులు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### వీధి వ్యాపారుల నుండి సుంకాలను రద్దు చేసినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన గ్రామీణ పౌర సేవా సమితి సభ్యులు కెఎస్ లాల్ రెడ్డి



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** వీధి (చిరు వ్యాపారస్తులు) వ్యాపారస్తుల నుండి వసూలు చేస్తున్న సుంకాలను రద్దు చేసినందుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు కసాపురం గ్రామీణ పౌర సేవా సమితి సభ్యులు కెఎస్ లాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గుంతకల్లు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు, భూములపై మీ నిర్ణయం హర్షణీయమని, గతంలో అనేక ప్రజా సంఘాలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఎలాంటి పురోగతి లేకపోవటంచే అనేక ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయని, ఈ భూములకు బోర్డులు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని, అలాగే గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం పై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రేషన్ సరఫరా సక్రమంగా సకాలంలో ప్రజలకు అందజేయాలని విన్నవించారు.

## అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న నారాయణ స్కూల్‌పైన చర్యలు తీసుకోవాలి

### ఒక కాంప్లెక్స్ అద్దెకు తీసుకొని పుస్తకాలను డంపు చేసుకొని అమ్ముతున్న నారాయణ విద్యాసంస్థలు

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుక్స్‌ను డంప్ చేసిన కాంప్లెస్ వద్ద ఆందోళన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న నారాయణ విద్యా సంస్థలను సీజ్ చేయాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అద్దె రూమ్‌లో డంపు చేసిన రూమ్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనను నారాయణ విద్యాసంస్థలు తుంగలో తొక్కుతూ గుంతకల్లు పట్టణంలో నారాయణ స్కూలు ముందున్న ఒక కాంప్లెక్స్‌లో ఒక రూమ్ను అద్దెకు తీసుకొని దాంట్లో నారాయణ విద్యాసంస్థలకు సంబంధించిన పుస్తకాలను నిలువ ఉంచి కొంతమంది పేరెంట్స్ తో విద్యాసంస్థలలో డబ్బులు కట్టించుకొని పదిమంది అయిన తరువాత ఈ కాంప్లెక్స్ దగ్గరకు వచ్చి పుస్తకాలు తీసుకొని పై తల్లితండ్రులకు అందజేస్తున్నారు. విద్యను దోపిడీ లాగా దొంగతనం లాగా తయారు చేస్తున్న నారాయణ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము నర్సరీ ప్రైమరీ సెక్షన్ వారికి 8000రూపాయల నుండి పదివేల రూపాయలు, హయ్యర్ సెక్షన్‌కు రూ.12వేల నుంచి రూ.30వేల వరకు వేలకు వేల రూపాయల వరకు పుస్తకాలను విక్రయిస్తున్నారు. ఇంత విచ్చలవిడిగా అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెక్కినట్టు నారాయణ విద్యాసంస్థలు ఆడిందే ఆట పాడిందే పాట అన్న పద్ధతుల్లో చూస్తా ఉన్నారన్నారు. కావున నారాయణ విద్యాసంస్థలపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే విద్యాసంస్థలను సీజ్ చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పి అఖిల్ పట్టణ సహాయ కార్యదర్శి రాజ కుమార్, పట్టణ నాయకులు రోహిత్, శెక్షావలి, సాయి, మోహిత్, పునీత్, తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమల స్థాపనకు విస్తృత ప్రోత్సాహం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఉపాధి అవకాశాలు సృష్టించే తయారీ మరియు సేవారంగ పరిశ్రమలకు విస్తృత ప్రోత్సాహం కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పరిశ్రమల అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 48వ జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ , ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ, సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సాహించాలని ఆదేశించారు. సింగల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయములో ఆమోదించవలసిందిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు ఫ్యాక్టరీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2015-20 ఇండస్ట్రియల్ పాలసీలో 1 యూనిట్ కు గాను రూ.2.98 లక్షల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. జిల్లాలో 2020-23 ఇండస్ట్రియల్ పాలసీలో 4 యూనిట్లకుగాను 25.51 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. జిల్లాలో 2023-27 ఇండస్ట్రియల్ పాలసీలో 11 యూనిట్లకుగాను 154.75 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. పి ఎం ఈ జిపి పథకం ద్వారా ఋణము మంజూరు అయిన యూనిట్లు అన్ని గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్డిఎం మరియు జిల్లా పరిశ్రమల అధికారులను ఆదేశించారు. జిల్లాలో రాబోవు భారీ పరిశ్రమల సమస్యలు తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ రాప్తాడులో ఐఏఎల్ఏ స్థాపించేందుకు మరియు ఏపీఐఐసీ ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ పార్కులను సత్వరము అభివృద్ధి చేయవలసినదిగా కోరారు. అన్ని బ్యాంకులు పీఎంఈజీపి, స్టాండప్ ఇండియా మరియు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ దరఖాస్తులను పరిశీలించి ఋణాలను విడుదల చేయవలసినదిగా ఎల్డిఎంను ఆదేశించారు. అన్ని బ్యాంకులు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీము క్రింద ఎం.ఎస్.ఎం.ఈలు ఋణము పొందాలంటే విధివిధానాలు ఔత్సాహికులకు వీలుగా అవసరమైన సమాచారాన్ని ప్రదర్శించాలని ఆదేశించారు.పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు ప్రస్తుతమున్న వివిధ పరిశ్రమలు జారీచేస్తున్న అనుమతులు వేగవంతము చేయడానికి, పారదర్శకత పెంచడానికి, ఇంకా ఏదయినా సమస్యలు ఉంటే వాటిని జిల్లా పరిశ్రమలు %ഠ% ఎగుమతి ప్రోత్సాహక కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇండస్ట్రియల్ పార్కు, గుత్తిలో స్థాపించిన నందిని ఫుడ్, సప్రీ సిమెంట్ ఫ్లై యాస్ బ్రిక్స్, ఎం.ఎస్.ఎం.ఈ, రాప్తాడు పార్కులో స్థాపించిన సప్తగిరి గ్రానైట్స్ ఇండస్ట్రీస్ లకు సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ ఇవ్వడానికి ఏపిఐఐసికి అనుమతించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జి.నాగరాజారావు, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎస్పిడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, డిటిసి వీర్రాజు, ఎల్డిఎం నరసింగ్ రావు, ఏపీపీసీబీ ఈఈ కిషోర్ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ మహేష్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆదికేశవులు, ఎస్ఈ కార్పొరేషన్ ఈడీ సారయ్య, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిటిసిపిఓ సువర్ణ, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ కిషోర్ రెడ్డి, ఏపీఐఐసీ డిజెడ్ఎం నాగార్జున రావు, కమర్షియల్ టాక్స్ ఏసీ సంజీవరెడ్డి, హార్టికల్చర్ డిడి ఫిరోజ్ ఖాన్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఫ్యాప్సి ప్రెసిడెంట్ శేషాంజనేయులు, ఫ్యాప్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, టిక్కీ ప్రతినిధి రామాంజనేయులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డయేరియా నిర్మూలనకు... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### చిన్న ముష్టూరులో వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** డయేరియా నిర్మూలనకు ఇంటి చుట్టూ ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించాలని, ప్రతి ఒక్కరు మురికి నీటి నిల్వలు లేకుండా తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావ్ ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని చిన్న ముష్టూర్ గ్రామంలో రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పావని నీ గ్రామంలో డయేరియా ప్రభావాన్ని, బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను జిల్లా పంచాయతీ అధికారి అడిగి తెలుసుకున్నారు. 5 ఏళ్లలోపు పిల్లలకు డయేరియా కేసులు రాకుండా జాగ్రత్తలు చేపట్టాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. గ్రామంలో లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్ చేపట్టిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నీటి నిల్వలు ఉన్నచోట లార్వా దోమలుగా వృద్ధి చెందుతాయని, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు సోకే అవకాశం ఉండదని అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.

దోమల వ్యాప్తి తో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబులుతాయని, ఇళ్ల వద్ద నీటి నిల్వలు ఉంచుకున్న డ్రమ్ములు, తొట్టెలు, ఇతరత్రా పాత్రలపై మూతలు వేసుకోవాలని చెప్పారు. ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ గ్లాసులు, వ్యర్థాలు, ఇతరత్రా చెత్తాచెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామంలో డయేరియాతో మృతి చెందిన కురుబ నాగేంద్ర ఇంటి వద్దకు చేరుకొని అక్కడ పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి పోసా చంద్రమౌళి, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఆరోగ్య సహాయకులు రాఘవేంద్ర, ఎం ఎల్ హెచ్ పి హిమబిందు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమలతో జాగ్రత్తగా ఉండండి

### - కళ్యాణదుర్గం తాలూకా మలేరియా అధికారి తిరుపాలయ్య

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల ప్రజలందరూ దోమల పట్ల జాగ్రత్తగా ఉండి డెంగ్యు, మలేరియా వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని కళ్యాణదుర్గం తాలూకా మలేరియా అధికారి తిరుపాలయ్య, ప్రభుత్వ వైద్యాధికారులు, అనూష, పటాన్ చంద్ భేగంలు ప్రజలకు తెలియజేశారు. డెంగ్యూ, మలేరియా జ్వరాల వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం మండలంలోని కదరంపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగినది. ముఖ్య అతిథులుగా హాజరైన వైద్యాధికారులు మాట్లాడుతూ దోమకాటు ఎంత ప్రమాదకరమని, దాని వల్ల జరిగే పోంచి ఉన్న ప్రమాదం, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలు అవగాహన కల్పించారు. చిన్నదోమ, పెద్దప్రమాదం, దోమ పుట్టరాదు దోమ కుట్ట రాదు, వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని సాయంత్రం వేళలో ఇంటి



పరిసరాలలో వేపాకు పొగ వేసుకో వాలని రాత్రి వేళలో నిదురించే సమయంలో దోమతెరను వాడాలని మరియు త్రాగునీరును వేడి చేసి చల్లార్చిన తర్వాత తాగాలని తెలియజేశారు. గ్రామంలోని గృహాలను సందర్శించి యాంటీ మలేరియా లార్వా సర్వే నిర్వహించి తగు సూచనలు చేశారు. వర్షాకాలం మొదలైనందున ప్రతి ఒక్కరూ త్రాగు నీరు శుభ్రపరిచిన తరువాతే త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శశికళ, ప్రకాష్, రాణి మంజుల, మమత, శ్యాంప్రసాద్ నరసింహులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత సమాజాన్ని నిర్మించాలి..

### – విద్యా వ్యవస్థలోని అన్ని వ్యవస్థలను ఒక గొడుగు కిందకు తీసుకురావాలి – ఫోర్టో(ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్)

అనంతరం విద్య మేజర్ న్యూస్ : అంతర్జాలంలో ఫోర్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య , రాష్ట్ర కో చైర్మన్ వెంకటరెడ్డి, అధికార ప్రతినిధులు బోనెల రమేష్, మాగంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నత సమాజాన్ని నిర్మించాలంటే విద్యా వ్యవస్థలోని అన్ని వ్యవస్థలను ఒక గొడుగు కిందకు తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సిపిఎస్ ను రద్దు చేస్తూ సిపిఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి న్నారు .పంచాయతీరాజ్ పరిధిలోని పాఠశాలలను మండల, జిల్లా పరిషత్ యాజమాన్యంలోకి, 84 జీవో రద్దు చేసి నగర, మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలలను మున్సిపల్ యాజమాన్య పరిధిలోకి విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు.. "ఉద్యోగ, ఉపాధ్యాయ, ఒకటవ తేదీన జీతాల ,పెన్షన్ల చెల్లింపుకు చట్టబద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యా వ్యవస్థ నిర్వీర్యానికి కారణమైన 117 జీవో రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ సిఆర్టి లకు ఎంటిఎస్ అన్వర్తింప జేయాలని విన్నవించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వసంతరావు, శేష ఫణి , కేశినేని ప్రభాకర్ రావు, గోపాలప్ప, దొడ్డా ఉమామహేశ్వ రరావు, కుమార్, అమర్నాథ్, ఆదిశేషయ్య, వేణుగోపాల్, ఏపీ సిపిఎస్ ఇఎ రామన్న పాల్గొన్నారు.

### ఏపికి పోలవరం, అమరావతి నిర్మాణమే

## ముఖ్యమంత్రి చంద్రబాబు కల : మాజీ మంత్రి పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :
ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం పోల వరం ప్రాజెక్ట్, అమరా వతి నిర్మాణమే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పూర్తి చేయడమే కల అని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఓడి చెరువు మండలం చింతమానిపల్లి పంచా యతీలో టిడిపి నాయ కులు బాబు నాయుడు కుమార్తె అనూష సీమంతం కార్యక్రమా నికి పుట్టపర్తి నియోజ కవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.అనుషను మాజీ మంత్రి అక్షిం తలు వేసి ఆశీర్వదిం చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లా డుతూ, ఇది ప్రజా ప్రభుత్వమని ,సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసు కుని ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి చెందుతుందని అయన ఆకాంక్షిం చారు. ఏపికి పోలవ రం, అమరావతి నిర్మాణం పూర్తి చేయ డమే ఈ ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అన్నారు.అంతే కాకుం డా రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అహర్నిశలు శ్రమించే వ్యక్తి అని అన్నారు. భావితరాల వారికి ఉపయోగపడే విధంగా రాష్ట్ర నిర్మాణం కోసం చంద్రబాబు నాయ కత్వం ఎంతో అవసరం అన్నారు. టీడీపీ ,జన సేన, బీజేపీ కూటమికి అధికారం ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఓడి చెరు వు మండలం లోని ఆల్లాపల్లి పంచాయతీ లో పర్యటించారు. పగడాల వారి పల్లి, చౌడంపల్లి లో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. అక్క డి నుంచి కొత్త చెరువు మండలం శ్యాం పురం లో నిర్వహించిన ఎద్దుల పరుగు పందెం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పరుగు పందెంలో గెలిచిన ఎద్దుల బండి రైతులకు నగదు, మెమెంటో లు అంద జేశారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయ కులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.